K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 215, పేజీలు - 09

సోమవారం, నవంబర్ 6, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## కామారెడ్డిలో కాంగ్రెస్
# బిగ్ స్కెచ్
### - కలిసొస్తే లెక్కే వేరు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఎన్నికల రాజకీయం రంజుగా మారుతోంది. బీఆర్ఎస్ వర్సస్ కాంగ్రెస్ పోటీ ఇప్పుడు కొత్త టర్న్ తీసుకుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సారి రెండు స్థానాల్లో పోటీ చేస్తున్నారు.

ఇదే సమయంలో గజ్వేల్ నుంచి ఈటల కామారెడ్డి నుంచి రేవంత్ రెండో స్థానంగా కేసీఆర్ పైన పోటీకి దిగుతున్నారు. కేసీఆర్ పై పోటీకి రేవంత్ కు పార్టీ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నిర్ణయం వెనుక భారీ స్కెచ్ ఉంది. గురి కుదిరితే సంచలనం నమోదవుతుందని పార్టీ అంచనా వేస్తోంది.

**కేసీఆర్ వర్సస్ రేవంత్**

తెలంగాణ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. తన సొంత నియోజకవర్గం గజ్వేల్ తో పాటుగా కామారెడ్డి నుంచి బరిలోకి దిగుతున్నారు. కేసీఆర్ పైన పోటీకి బీజేపీ నుంచి గజ్వేల్ బరిలో మాజీ మంత్రి ఈటల దిగుతున్నారు. దీంతో పాటుగా తన నియోజకవర్గం హుజూరాబాద్ నుంచి పోటీ చేస్తున్నారు. అయితే, అనూహ్యంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ ను ముఖ్యమంత్రి పైన పోటీకి దింపాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది. అక్కడ సీటు ఆశిస్తున్న షబ్బీర్ అలీకి నిజామాబాద్ అర్బన్ ఖరారు చేసింది. ఈ నెల 10న కర్ణాటక సీఎం సిద్దరామయ్య కామారెడ్డిలో పార్టీ బహిరంగ సభలో పాల్గొంటారు. బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తారు. అదే రోజున రేవంత్ కామారెడ్డిలో నామినేషన్ దాఖలు చేయనున్నారు.

**కాంగ్రెస్ కొత్త లెక్కలు**

కామారెడ్డిలో సిట్టింగ్ ఎమ్మెల్యే కాదని కేసీఆర్ బరిలో నిలిచారు. రెండు నియోజకవర్గాల్లో గెలిస్తే ఏ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కేసీఆర్ కొనసాగుతారనే దాని పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గజ్వేల్ తో తన అనుబంధం కొనసాగుతుందని కేసీఆర్ స్పష్టత ఇచ్చారు. ఇదే సమయంలో కేసీఆర్ పైన రేవంత్ ను పోటీకి దింపాలనే కాంగ్రెస్ నిర్ణయం వెనుక భారీ వ్యూహమే కనిపిస్తోంది. కేసీఆర్ ను ఢీ కొట్టటం ద్వారా రేవంత్ ఇమేజ్ పెరగటం ఖాయంగా కనిపిస్తోంది. నియోజకవర్గంలో ఉన్న సామాజిక సమీకరణాల్లో భాగంగా అక్కడే బీసీ డిక్లరేషన్ విడుదలకు కాంగ్రెస్ నిర్ణయించింది.

6లో ▶

# కాలుష్యం ఎఫెక్ట్
## - ట్రక్కులు బంద్

- ఢిల్లీలో రోజురోజుకూ పడిపోతున్న వాయు నాణ్యత సూచీలు
- ఢిల్లీలోకి ట్రక్కులు రాకుండా నిషేధం విధించిన కేంద్రం
- అన్ని రకాల నిర్మాణాలు, కూల్చివేతలు బంద్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ఢిల్లీ అగ్రస్థానంలో ఉండటం డేంజర్ బెల్స్ మోగిస్తోంది. దేశ రాజధాని ప్రాంతం ఢిల్లీలో వాయు నాణ్యత సూచీలు రోజు రోజుకూ క్షీణిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలోనే పరిస్థితి మరింత

6లో ▶

## ఒకరిద్దరు చెప్తే
# సీఎం అయ్యే వ్యక్తి కాదు
### - అధికారంలోకి వస్తే కేసీఆర్ ఆస్తులు స్వాధీనం చేసుకుంటామన్న బండి



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు బీసీలను చిన్న చూపు చూస్తున్నాయని, జనాభాలో అధిక శాతం ఉన్న వర్గాన్ని అణచి వేయాలని చూస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ విమర్శించారు. కరీంనగర్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. అణగారిన వర్గాల పట్ల ఆ పార్టీల వైఖరి మార్చుకోవాలని, వెంటనే వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ వర్గమంతా బీజేపీకి అనుకూలంగా వ్యవహిస్తోందని, ఎస్సీ, ఎస్టీలతో పాటు అగ్రవర్ణాల్లో పేదలు కూడా తమ పార్టీకి మద్దతిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 50 శాతం బీసీలకు టికెట్లు ఇచ్చేందుకు

6లో ▶

# కులగణనతో లాభాలేంటి.?



### - జగన్ సర్కారు వ్యూహమేంటి.?

- కులగణనకు ఏపీ కేబినేట్ ఆమోదం
- ఈ నెలలోనే కులగణన ప్రారంభించే అవకాశం
- ఇప్పటికే కులగణన పూర్తి చేసిన బిహార్



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ జాతీయ స్థాయిలో ఏ కూటమిలోనూ లేదు. ఎన్డీయేతో సన్నిహితంగా మెలుగుతున్నప్పటికీ ఆ కూటమిలో అయితే చేరలేదు. ఇక 'ఇండియా' కూటమి వైపు జగన్ పార్టీ కన్నెత్తి కూడా చూడటం లేదు. అయితే ఇండియా కూటమి రాష్ట్రాల సీఎంలు కులగణనకు మొగ్గు చూపుతుండగా జగన్ సర్కారు సైతం ఈ దిశగానే అడుగులేస్తుండటం గమనార్హం. శుక్రవారం జరిగిన కేబినెట్ భేటీలో 38 అంశాలపై చర్చ జరగ్గా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, కులగణన చేపట్టాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోన్న సంగతి తెలిసిందే. 2024 లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ గెలిచి, అధికారంలోకి వస్తే కేవలం రెండు గంటల్లోనే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. అక్టోబర్ 28న జరిగిన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ ఈ హామీ

6లో ▶

## కాంగ్రెస్ వల్లే కేంద్రానికి
# సింగరేణి వాటా
### తామే సంస్థను లాభాల్లోకి తెచ్చామన్న సీఎం కేసీఆర్

- ప్రాసలు, పంచులతో కేసీఆర్ స్పీచ్
- బీఆర్ఎస్ దే మళ్లీ అధికారం అన్న సీఎం
- సీఎం ప్రచార వాహనం తనిఖీ



ఖమ్మం (ప్రశ్న న్యూస్) 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సింగరేణి నష్టాల్లోనే ఉందని, తెలంగాణ వచ్చిన వెంటనే ఆ ఉద్యోగులకు 3 శాతం ఇంక్రిమెంట్ ఇచ్చామని సీఎం కేసీఆర్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఖమ్మం ఆశీర్వాద సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు వస్తే గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయని, ఆగం కావొద్దని ప్రజలకు సూచించారు. చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి పార్టీ, ఆ పార్టీ తరపు అభ్యర్థికి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. అయితే అన్ని సభల్లోనూ దాదాపు సేమ్ స్పీచ్‌నే రిపీట్ చేస్తున్న కేసీఆర్ ఖమ్మంలో మాత్రం కొంచెం డిఫరెంట్‌గా ప్రసంగించి ఆకట్టుకున్నారు. ప్రాసలు, పంచులతో ఓవైపు పువ్వాడ అజయ్ కుమార్‌ను ప్రశంసిస్తూనే మరోవైపు తుమ్మల నాగేశ్వర్ రావుపై సెటైర్లు వేశారు. ఖమ్మం నియోజకవర్గాన్ని పువ్వాడ అజయ్ కుమార్ ఎంతో అభివృద్ధి చేశాడని కేసీఆర్ తెలిపారు. ప్రభుత్వంతో గొడవ పడి మరీ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ విజన్‌తో పాటు పువ్వాడ మిషన్‌తో ఖమ్మం అభివృద్ధి కొత్త పుంతలు తొక్కిందని కొనియాడారు. మరోవైపు వికారంగా ఉన్న లకారం చెరువును ఎంతో సుందరంగా తయారు చేసి పట్టణవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాడని పువ్వాడను కేసీఆర్ మెచ్చుకున్నారు. వాడ వాడలా పువ్వాడ అని అప్పట్లో పేపర్లలో అజయ్ కుమార్ ఫొటోలు వచ్చేవని గుర్తు చేశారు. సైకిల్ మీద ప్రతి వాడలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు ఎంతో చేరువయ్యాడని తెలిపారు. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేసిన

6లో ▶

## పోలీసులు ప్రైవేట్ సైన్యంలా మారిపోయారు
### - తాలిబాన్ల రాజ్యం గుర్తుకు తెస్తున్నారన్న లోకేశ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ పోలీసులు వైసీపీ ప్రైవేట్ సైన్యంలా మారిపోయారని, ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలపై అణచివేతకు పాల్పడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆరోపించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో ఆటవిక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ దళిత నేత ముల్లింగి వెంకటరమణను, కల్లూరు సీఐ కత్తి శ్రీనివాసులు అక్రమంగా నిర్బంధించి, చేతులు వెనక్కు కట్టి, నోట్లో గుడ్డలు కుక్కి చిత్ర హింసలకు గురి చేశారని, ఇది తాలిబాన్ల రాజ్యాన్ని గుర్తుకు తెస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న రాజ్యహింసను నిలువరించి

6లో ▶

## మిమ్మల్ని మించిన తెలంగాణ
# ద్రోహులు ఉంటారా
### - కేసీఆర్, కేటీఆర్ పై షర్మిల ఫైర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నుంచి తప్పుకున్నా, బీఆర్ఎస్ ను ఓడించేందుకు వైఎస్ షర్మిల విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అభివృద్ధిపై చర్చించే దమ్ము, ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికీ తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకోవడంపై షర్మిల మండిపడ్డారు. మంత్రి కేటీఆర్ కు అభివృద్ధిపై చర్చించే దమ్ము, ధైర్యం లేక ఇంకా సెంటిమెంట్ ని వాడుకుంటున్నారా అని నిలదీశారు. రెండు పర్యాయాలు రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని గెలిపిస్తే సంపదను పందికొక్కుల్లా తినేశారని ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేశారు.

**మిమ్మల్ని మించిన తెలంగాణ దోహులు ఉండరేమో**

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ను మిమ్మల్ని మించిన తెలంగాణ దోహులు ఇంకెవ్వరు ఉండరని వైఎస్ షర్మిల మండిపడ్డారు. ప్రజలు మిమ్మల్ని ఎంతగానో

6లో ▶

## బీజేపీతో జనసేన
# పొత్తు ఫైనల్
### - 9 స్థానాలకు ఓకే చెప్పిన పవన్ కళ్యాణ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఎన్నికల్లో బీజేపీ, జనసేన మధ్య పొత్తు అంశం ఓ కొలిక్కి వచ్చింది. జనసేనకు 9 స్థానాలు ఇవ్వాలని బీజేపీ అధిష్టానం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఖమ్మం, అశ్వారావుపేట, కొత్తగూడెం, కూకట్పల్లి, వైరా, నాగర్ కర్నూలులో జనసేన అభ్యర్థులు పోటీ చేయనున్నారు. ఇంకా 3 స్థానాలపై స్పష్టత రాలేదు. తొలుత జనసేన 11 చోట్ల పోటీ చేయాలని భావించినా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డితో జనసేనాని పవన్ కల్యాణ్ చర్చల అనంతరం 9 స్థానాలకు ఆ పార్టీ అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో రెండు పార్టీల అభ్యర్థుల విజయానికి సమిష్టిగా పని చేయాలని నేతలు ఓ నిర్ణయానికి వచ్చారు. తెలంగాణలో 32 స్థానాల్లో పోటీ చేస్తామని జనసేన తొలుత ప్రకటించింది.

ఆ తర్వాత కీలక పరిణామాల నేపథ్యంలో బీజేపీ నేతలు లక్ష్మణ్, కిషన్ రెడ్డి పవన్ ఇంటికి వెళ్లి ఇటీవల చర్చలు జరిపారు. అనంతరం అమిత్ షాను జనసేనాని చర్చించారు. ఈ క్రమంలో జనసేనకు 9 స్థానాలు ఇచ్చేందుకు బీజేపీ పెద్దలు అంగీకరించడంతో పవన్ ఓకే చెప్పారు.

**88 చోట్ల బీజేపీ అభ్యర్థుల ఖరారు**

తెలంగాణ ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో బీజేపీ అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి వ్యవహరిస్తోంది. ఇప్పటికే 3 జాబితాల్లో 119 నియోజకవర్గాలకు గాను 88 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన 31 నియోజకవర్గాలకు సంబంధించిన జాబితాను ప్రకటించాల్సి ఉండగా, జనసేనతో పొత్తు ఖరారైంది. ఈ క్రమంలో జనసేన 9 స్థానాల్లో బరిలో నిలవగా, మిగిలిన 22 స్థానాలకు అభ్యర్థుల జాబితాను ప్రకటించేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. సోమవారం ఢిల్లీలో జరగనున్న బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశానికి కిషన్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ సమావేశంలో తెలంగాణలో పోటీ చేసే అభ్యర్థులపై కసరత్తు కొలిక్కి రానుంది. అనంతరం బీజేపీ 22 మంది అభ్యర్థులతో 4వ జాబితాను విడుదల చేసే అవకాశం ఉంది.

**ప్రధాని సభకు పవన్ హాజరు**

6లో ▶

## భారత జాగృతి సంస్థ
# నూతన బాధ్యులు తీసుకున్న సభ్యులు



**దర్పల్లి(ప్రశ్న న్యూస్)** భారత జాగృతి సంస్థాగత నియామాకాలలో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆదేశానుసారం ప్రధాన కార్యదర్శి నవీనా చారి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అవంతి రావు సూచనల మేరక నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని దర్పల్లి మండల గ్రామ కమిటీలు నియామకాలు నిజామాబాదు రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయిచరణ్ యువజన విభాగ కో కన్వీనర్ విక్కి అతీతులుగా ధర్పల్లి మండల కన్వీనర్ బేల్దారి ధర్మేష్ ఆధ్వర్యంలో భారత జాగృతి సంస్థ బలోపితం కొరకు గ్రామ కన్వీనర్లను ఉప కన్వీనర్ లను నియమించడం జరిగింది.భారత జాగృతి నిజామాబాద్ విద్యార్థి విభాగం రూరల్ కన్వీనర్ గా అవుసుల రామ్‌కో కన్వీనర్ గా లక్కం రాహుల్,గోవిందపల్లి గ్రామ కన్వీనర్ గోలేం నవీన్ కో కన్వీనర్ కుంట శేఖర్ రామడుగు గ్రామ కన్వీనర్ గింపల్లి ప్రమోద్ కో కన్వీనర్ కొట్టూర్ భాను చందర్.మైలారం గ్రామ కన్వీనర్ నూత్ పల్లి సురేష్ కో కన్వీనర్ ఎంపల్లి విజేందర్ దుబ్బాక గ్రామ కన్వీనర్ మొచ్చే గణేష్ కో కన్వీనర్ ఈ సురేష్ చల్లగర్గ గ్రామ కన్వీనర్ జంగిడి సురేష్ కో కన్వీనర్ మగ్గిడి ప్రసాద్‌కేశారం గ్రామ కన్వీనర్ మగ్గిడి శ్రీపాల్‌కో కన్వీనర్ మగ్గిడి గంగాధర్ లకు బాధ్యతలు నియమించడం జరిగింది.నూతన బాధ్యులు తీసుకున్న సభ్యులు సంస్థ ఆశయాలకు కట్టుబడి శక్తివంచన లేకుండా కృషి చేయాలని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయి చరణ్ సూచించారు.వీరి నియామకం వెంటనే అమలులోకి వస్తుంది అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జాగృతి సిరికొండ మండల కో కన్వీనర్ గంగాధర్ వినీల్, రూపేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాజిరెడ్డి జగన్ ఆధ్వర్యంలో
# బి.ఆర్.ఎస్ లోకి చేరికలు

- మాట ఇచ్చి మడిమ తిప్పని నాయకుడు బాజిరెడ్డి గోవర్ధన్



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలం లో టిఆర్ఎస్ అభివృద్ధినీ చూసి బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి 50 మంది, దుబ్బాకలో యువకులు బీఆర్ఎస్ లో చేరిక, రామడుగు గ్రామంలో వందమంది చేరిక ఈ చేరికల కార్యక్రమంలో ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్, బిజెపిల నుండి వచ్చిన యువతలందరికీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోబాజిరెడ్డి జగన్ మాట్లాడుతూ మమ్మల్ని పిలిచి మరీ చేరుతున్నారు. మాయమాటలు చెప్పడం ఏదైనా ఆశ పెట్టడం కాకుండా బిఆర్ఎస్ పనితీరును చూసిన యువత స్వచ్ఛందంగా దుబ్బాక,రామడుగు గ్రామంలో భారీ సంఖ్యలో చేరిక ఈసారి మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ను కచ్చితంగా గెలిపిస్తాం మేము ప్రచారం చేస్తూ మా చుట్టాలకు బంధువులకు కూడా చెప్తూ కారు గుర్తుకు ఓటు వేసి అక్కడ కెసిఆర్ను ఇక్కడ బాజిరెడ్డి గెలిపించాలని రామడుగు గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ అన్నారు. ధర్పల్లి వాయిస్ ఎంపీపీ కల్లేడా నవీన్ రెడ్డి మాట్లాడుతూ అడిగినవారికి అడిగినంత ప్రతి ఒక్కరికి ప్రతి కులాలకు ప్రతి ఇంటికి సీఎం కేసీఆర్ ఇచ్చిన పథకం లేని ఇల్లు అంటూ లేదు ఏదో రకంగా ప్రభుత్వం నుంచి ప్రతి ఒక్కరికి సహాయం అందించారు అని అన్నారు. దుబ్బాకలో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెండు పార్టీల నుండి యూత్ చేరారు అదే రకంగా అభివృద్ధి కొరకు చాలా పాటుపడతామని అన్నారు.ఎమ్మెల్యేగా బాజిరెడ్డిని గెలిపించుకున్న మనకు అడిగిన వెంటనే పనులు మంజూరు ఇచ్చారు. రామడ్గు మండలం చేస్తామని చెప్పి మాట ఇచ్చి మడిమ తిప్పని నాయకుడని నిరూపించిన బాజిరెడ్డి గోవర్ధన్ అన్న ని ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాజిరెడ్డి జగన్ ధర్పల్లి జెడ్పిటిసి, ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి,ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, హనుమంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ రెడ్డి, దుబ్బాక సర్పంచ్ సిర్సు వెంకట్, ఎంపీటీసీ పెండ గంగాధర్, రామడ్గు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ గౌడ్, రామడుగు యూత్ అధ్యక్షుడు భూమొల్ల సాయి గోవింద్ పల్లి ఎంపీటీసీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కనుచూపు మేరలో కనపడని కాంగ్రెస్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ గా ఎదగడాన్ని చూసి ఆకర్షితులై, చిలుకానగర్ డివిజన్, ఆదర్శ్ నగర్ లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీని వీడి 50 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ శాలువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మెట్టు ప్రభాకర్ రెడ్డి, కుంభం నరసింహారెడ్డి, రాజారెడ్డి, పి. రాంరెడ్డి, ఎన్. మహేందర్ రెడ్డి, పి. శ్రీనాథ్ రెడ్డి, ఎస్. మహేశ్వర రెడ్డి, బి. జంగారెడ్డి, పి. నరేందర్ రెడ్డి,బి. సందీప్, శ్రీధర్, గడ్డంపల్లి, రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్రంలో పల్లకి ఉత్సవం



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించబడింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# మదన్ లాల్ గెలుపు కోసం కృషి..!!

- గడపగడపకు వెళ్లి ఓటర్లను కలుస్తున్న నాయకులు..



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) మండలపరిధిలోని కాకర్లగ్రామం లో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు అధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం కొనసాగించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పేరుపేరునా ప్రతి ఒక్కరిని గుర్తించుకునే బానోత్ మదన్ లాల్ ను గెలిపించాలని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో భానోత్ మదన్ లాల్ ను గెలిపించుకుంటే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ పాలన చూడండి, గతంలో పాలకుల పాలన చూడండి అని వివరించారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని మరోసారి అభివృద్ధికి పట్టం కట్టి వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిమట పుల్లయ్య పోలురి సురేష్ ఇడుపుల సుందరయ్య, ఓర్సు నరేష్ ,మిరియాల హరీష్, కిన్నెర దేవయ్య ,వేల్పుల సీతయ్య ,మంద కాంతయ్య, మంద రాము ,బాసిబోయిన రమేష్ ,వేల్పుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్


- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరేకపూడి గాంధీ కి బ్రహ్మరథం పడుతున్న శేరిలింగంపల్లి ప్రజలు
- సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రచారం



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీ అంబేద్కర్ విగ్రహం నుండి మొదలుకుని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం పాదయాత్ర ప్రారంభించి బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్ల పాలనలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును వివరిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఊహించని విధంగా అభివృద్ధి జరుగుతుందన్న అభిప్రాయాన్ని ఇక్కడి ప్రజలు వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాల్లో భాగంగా షాదీముబారక్, ఆసరా పింఛన్లు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు, తదితర పథకాలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు దోహదపడుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ చేసిన అభివృద్ధితో పాటు సీఎం కేసీఆర్ ఈ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సాదించడంతో ఎమ్మెల్యే అభ్యర్థి అరేకపూడి గాంధీ గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, కాలనీ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, సీనియర్ నాయకులు లింగారెడ్డి, రమేష్, వేణుగోపాల్ రెడ్డి, రమణయ్య, ప్రభాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ రాంబాబు, శ్రీకళ, పర్వీన్ బేగం, పాపిరెడ్డి కాలనీ బస్తీ కమిటి ప్రెసిడెంట్ లు సాయినందన్ ముదిరాజ్, తలారి విజయ్, రాజ శేఖర్, అనిల్, పవన్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల సన్నిధానంపై కన్నేసిన దొంగ.!

- అర్ధరాత్రి చాకచక్యంగా ఆరు సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లిన దొంగ.



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) మండలపరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో అయ్యప్ప స్వాముల సన్నిధానంపై కన్నేశాడు ఓ దొంగ, అయ్యప్ప సన్నిధానంలో ఆరు సెల్ ఫోన్లు చోరీ చేసాడు. ఓ దొంగ, నరసాపురం గ్రామంలో రెండు రోజుల క్రితమే గ్రామానికి చెందిన 18 మంది అయ్యప్ప భక్తులు మాల ధరించి, పీఠం ఏర్పాటు చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ క్రమంలో శనివారం రాత్రి పూజలు ముగించుకొని స్వాములు గాఢ నిద్రలో వున్నారు, ఆసమయంలో అర్ధరాత్రి ఓ దొంగ చాకచక్యంగా సన్నిదానంలోకి ప్రవేశించి స్వాములకు సంబంధించిన సుమారు లక్ష రూపాయల విలువ గల ఆరు టచ్ స్క్రీన్ సెల్ఫోన్లను అపహరించి క్షణాల వ్యవధిలో బైకుపై కొత్తగూడెం వైపుకు పారిపోయినట్లు స్వాములు తెలిపారు. ఒక కీప్యాడ్ ఫోన్ దొంగకు దొరకగా ఆ ఫోన్ ను స్వామి ముఖంపై విసిరి పారిపోవడం కొసమెరుపు. ఇదే తరహాలో గత సంవత్సరం మాచినిపేట తండా అయ్యప్ప పీఠంలో కూడా దొంగతనం జరిగింది. కాబట్టి మండల వ్యాప్తంగా ఉన్న అయ్యప్ప స్వాములు రాత్రి వేళలో జర జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నారు..

# శిల్పారామంలో అలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జరిగిన గాయత్రీ స్కూల్ అఫ్ డాన్స్ గురువర్యులు డాక్టర్ జ్యోతి శేఖర్, శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశా పంచరత్న, జయ జయ దుర్గే, దశావతర శబ్దం, అంత రామమయం, మండూకశబ్దం , రామకోదండ రామ,చక్కని తల్లికి, అలరులు కురియగా మొదలైన అంశాలను గాయత్రీ శేఖర్, ఈషా, షణ్ముఖ సహస్ర, వైష్ణవి, నాగమణి, మీనాక్షి, దీప్తి, అన్విత పావని, సిరి ఆరాధ్య, కీర్తన, అక్షయ, రిధి, రాధా, సాన్విక, కిన్నెరా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# మీలో ఒకరిగా ఉంటా అభివృద్ధికి పాటుపడతా

- మీ అభిమానమే నాకు విజయ సోపానం



నెల్లికుదురు( ప్రశ్న న్యూస్)గతంలోనూ ప్రజల వెంటే ఉన్నానని ఎమ్మెల్యేగా విజయం సాధించిన మీలో ఒకరిగానే ఉంటానని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం ఇనుగుర్తి మండలం చిన్ననాగారం లోని శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ఆరంభించారు. గ్రామంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో నాయకులు కార్యకర్తలు పార్టీ ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ బైర అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా చేరారు. చేరిన వారిలో వార్డు సభ్యులు వైదుగుల జ్యోతి చిన్న కుమార్ రెడ్డి, గౌడ యాదవ విశ్వబ్రాహ్మణ, ముదిరాజ్ సంఘాల నాయకులు బైరు శ్రీరాములు గౌడ్, సుధాకర్ గౌడ్, ఉడుత కొమరుమల్లు యాదవ్, వై శ్రీనివాస్,నాని నరేష్,పోలోజు ఈశ్వర చారి, రిటైర్డ్ ఏఎస్ఐ మధనాచారి, మునిగంటి రామాచారి,రాజు శోభన్ బాబు చారి, శీలం శ్రీనివాస్ ల తో పాటు సుమారు 100 మంది వివిధ కుల సంఘాల నాయకులు యువకులు కాంగ్రెస్లో చేరారు.గ్రామాలలో ప్రచారం నిర్వహించారు ఆయా గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యతో తరలివచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అయ్యగారి పల్లి, వీరారెడ్డిపల్లి, లాలు, రాము చీన్య తండలతో మండల కేంద్రం ఇనుగుర్తిలో ప్రచారాన్ని నిర్వహించగా భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నుంచి నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ నేను ప్రజల మనిషిని ప్రజల కష్టసుఖాల్లో నిరంతరం ఉండేవాడిగా మీరు ఆదరించి చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను బరాబర్ అమలు చేస్తామన్నారు. కాగ పార్టీ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య మురళి నాయక్ కు మద్దతు తెలుపుతూ ప్రచారములో పాల్గొన్నారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు భరత చందర్ రెడ్డి సత్యపాల్ రెడ్డి,జిల్లా ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ బైర అశోక్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, కాసం లక్ష్మారెడ్డి, కూరెల్లి సతీష్,బైరు శ్రీనివాస్ గౌడ్, మట్ట వెంకటరెడ్డి, పట్నం శెట్టి నాగరాజు, బాబురావు, గంజి శ్రీనివాస్ రెడ్డి, చిన్నాలకట్టయ్య కొంతం శ్రీనివాస్,తుమ్మనపల్లి సతీష్ చారి,బైరు వెంకటయ్య, కొయ్యడి పృథ్వీరాజ్,దాసరి ప్రకాష్, బైరు వెంకన్న, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైరా అసెంబ్లీ బరిలో మాళోత్ రాందాస్ నాయక్.?


- కాంగ్రెస్ టికెట్ రాకపోతే ఇండిపెండెంట్ గా దిగుతారా.?



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ టికెట్ రాకపోతే వైరా నియోజకవర్గం నుండి అసెంబ్లీ బరిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలిచేందుకు టీపీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మొగ్గుచూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. గత పది సంవత్సరాలుగా పార్టీని అంటిపెట్టుకుని నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన రాందాస్ నాయక్ కి ఈసారి ఖచ్చితంగా వైరా టికెట్ వస్తుందనే ధీమాలో ఉన్నారు. పొత్తుల నేపథ్యంలో అధిష్టానం నుండి ఎలాంటి స్పష్టమైన హామీ లభించకపోవడంతో తను ఇండిపెండెంట్గా బరిలో నిలిచేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు నియోజకవర్గ కార్యకర్తలకు నేనున్నా అంటూ అనేక విధాలుగా అండగ ఉండి ఎన్నో సేవలు అందించారు. ఈసారి ఎలాగైనా అసెంబ్లీ బరిలో నిల్చోవాలని ఆశిస్తున్నారు పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన తనకు టికెట్ ఇవ్వకపోవడం బాధాకరమని వైరా నుండి రాందాస్ నాయక్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలబడితే గెలుపు పక్కా అంటున్నారు ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు తోడ్పడిన తనకు టికెట్ ఇవ్వకపోవడం ఎంతో బాధాకరమని, పార్టీ ద్వారా ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచి ప్రజలకు ఎంతో సేవ చేయాలన్న లక్ష్యంతో వచ్చానని, అలాంటి సమయంలో తనకు టిక్కెట్టు దక్కకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన సన్నిహితుల దగ్గర ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలుస్తుంది. సర్వేల ప్రకారం టికెట్ కేటాయిస్తామన్న అధిష్టానం చేసిన సర్వేలు ఎటుపోయాయని ఆయన అనుచరులు ప్రశ్నిస్తున్నారు. అధిష్టానం చేపట్టిన సర్వేలలో రాందాస్ నాయక్ కే సర్వేలు మొగ్గుచూపు అని వైరా కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆయనకు కేటాయిస్తే విజయం వరిస్తుందని సర్వేలు తేల్చి చెప్పాయని, అధిష్టానం నిర్ణయం ఇప్పుడు ఏమైందని అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నారు. కష్టపడి పార్టీ కోసం, ప్రజల కోసం నిరంతరం పనిచేసే ఆయన లాంటి వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన అనుచరులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా రాందాస్ నాయక్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవడం దాదాపు ఖాయమైనట్టు తెలుస్తుంది.

# వేదం ఈశ్వరుని యొక్క స్వరూపం

- శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి
- వేద విద్యను వేద విద్యార్థులను ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుంది




**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలో జరిగిన వేద సభ కార్యక్రమం అశ్వయుజ బహుళ అష్టమి ఆదివారం రోజున ఘనంగా ముగిసింది. ఉదయం గోపూజ గురుపూజ గురు వందనం కార్యక్రమంతో ప్రారంభమైంది. అనంతరం వేద పండితులు వేద విద్యార్థులచే వేద స్వస్తి శుక్ల యజుర్వేద హవన పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సార్వజనిక సభలో ధర్మపురి శ్రీ పీఠాధిపతులు శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ వేదం ఈశ్వరుని యొక్క స్వరూపమని వేద విద్యను అభ్యసించినట్లయితే ఈశ్వరుని కరుణాకటాక్షాలు ఎల్లవేళల లభిస్తాయని అన్నారు. వేదగడ్డగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ఆయన ప్రశంసించారు. భారతదేశంలో వేద విద్య వ్యాప్తి చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి గురు సేవ చేస్తే గురువు యొక్క తత్వం పూర్తిగా బోధపడుతుందన్నారు. వేద విద్యార్థులే కాకుండా ప్రతి ఒక్క బ్రాహ్మణుడు ప్రతినిత్యం సంధ్యావందనం సరైన కాలంలో చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ సాయినాథ శర్మ బ్రహ్మానంద, శర్మ డాక్టర్ కందుకూరి సుబ్రహ్మణ్యం, శ్రీ కార్యం శ్రీ కంచి కామకోటి పీఠం నుండి బ్రహ్మశ్రీ చల్లా విశ్వనాథ శాస్త్రి, గట్టు నారాయణ గురుజి, కేవీఎల్ఎన్ హరిబాబు, శశిభూషణ్ కాచే తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ ముగింపు సభ సందర్భంగా వేద సన్మాన సభ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే జయ పత్రికలను సాధించిన విద్యార్థులకు ఐదు బహుమతులు అందజేశారు. వీటిలో ఏడిది సుబ్రహ్మణ్య సూర్యనారాయణ మూర్తి, ఉత్తమ అధ్యాపక పురస్కారం సాంగ స్వాధ్యాయ భాస్కర కుప్పా లక్ష్మణావధాని స్మారక ఉత్తమ విద్యార్థి పురస్కారం, ఈవని రామ కృష్ణ ఘనపాటి ఉత్తమ విద్యార్థి పురస్కారం, కుప్పా ప్రసన్నాంజనేయ శాస్త్రి, స్మారక విద్యార్థి పురస్కారం శ్రీపాద వెంకటేశ్వర్లు స్మారక విద్యార్థి పురస్కాలను విద్యార్థులకు అందజేశారు. అలాగే వేద విద్యలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

# బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. మంథని మండలం గుంజపడుగు గ్రామంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి భీఆర్ ఎస్ పార్టీ లోకి పార్టీలోకి ఆహ్వానించారు.

# కంటోన్మెంట్ లో కారు జోరు, లాస్యనందిత అద్వితీయ స్పందన

- బొట్టు పెట్టి ఆశీర్వచనం,గులాబీ కే పట్టం కడతామన్న జనం



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించి,అభివృద్ధికి కృషి చేశారని బీఆర్ఎస్ సర్కారు ను మరోసారి గెలిపించాలని కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ప్రజలను కోరారు.గులాబీ పాలనలో సబ్బండవర్ణాలకు న్యాయం జరిగిందనిపేర్కొన్నారు.మరో వైపు కంటోన్మెంట్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే గులాబీ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒకటో వార్డులో పాదయాత్ర నిర్వహించారు.ఓటర్లను ఆకట్టుకునే క్రమంలో ఆటోని నడిపి అందర్నీ ఆశ్చర్య పరిచారు.సంక్షేమ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా నమ్మవద్దని, గులాబీజెండాతోనే అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని లాస్యనందిత వెల్లడించారు.కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ సభ్యులు రామక్రిష్ణ, సీనియర్ నాయకులు నర్సింహ్మా, హసీన్ ఖాన్, పద్మ, తెలంగాణ సినియర్ ఉద్యమకారులు ప్రభు గుప్తా, బద్రుద్దీన్, మధు, ఇక్బాల్, ఆరిఫ్, ముక్తార్, రిజ్వాన్, సమీర్, సతీశ్, అశ్వాక్, శంషాద్, శ్రవణ్, కిశోర్, అనిల్ కుమార్ యాదవ్, విజయ్ కుమార్ యాదవ్, సతీష్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, రమేశ్ తదితరులుపాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కే మా మద్దతు మేరు కుల సంక్షేమ సంఘ ఏకగ్రీవ తీర్మాణం



**కాప్రా (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ ఎన్.టి.ఆర్ నగర్ కమిటీ హాల్లో, మేరు కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రుద్రంగి కరుణాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా మేరు కుల సంక్షేమ సంఘం వారు తమ సంఘానికి ఒక భవనం నిర్మించాలని అందుకు అనువైన కొంత స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ, బండారి లక్ష్మారెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో అన్ని కుల సంక్షేమ సంఘాలకు న్యాయం జరిగిందని గుర్తుచేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, తప్పకుండా భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# నాకు జన్మనిచ్చిన మల్లాపూర్‌కు రుణపడి ఉంటా: బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా (ప్రశ్న న్యూస్)** మల్లాపూర్ డివిజన్, పఠాన్ బస్తిలో, అల్తాఫ్,మునీరుద్దిన్ ఆధ్వర్యంలో,మల్లాపూర్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో తెలంగాణలో కేసీఆర్ దయవల్ల మైనారిటీస్ చాల సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేస్తూ, షాదిముబారక్ లాంటి పథకంతో ఎంతోమంది జీవితాల్లో వెలుగొచ్చిందని, రాబోవు ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డి ని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం అంటూ తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, తమ బస్తీలో ఉన్న పలు సమస్యలు బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మల్లాపూర్ తాను పుట్టిన ఉరంటూ గుర్తుచేశారు. తన దృష్టికి తీసుకొచ్చినటువంటి సమస్యలన్నీ తప్పకుండా పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, మల్లాపూర్ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలంటే, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని, అందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు.

# కూకుట్ పల్లి లో కారుజెట్ స్పీడ్, యూనాన్మాస్గా కాలనీలు

- కూకట్పల్లి నియోజకవర్గం లో మాధవరం దూకుడు
- కుల సంఘాలు,కాలనీ వాసులతో సమావేశం



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్వర్యంలో కులాలకు మతాలకు అతీతంగా అన్నీ వర్గాల వారీగా అన్ని ప్రాంతాల వారికి అండగా నిలిచింది అని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజవర్గంలోని మూసాపేట్ డివిజన్ లో పలు కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. మోచి సంఘం వారు,కర్ణాటక ప్రాంతానికి చెందిన వారు, పలు కాలనీలలో ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ తీర్మానాలు చేశారు. అనంతరం కాపు ఆత్మీయ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక కూకట్పల్లి నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని అన్ని ప్రాంతాల వారికి అన్ని కులాల వారికి సమానంగా చూస్తూ ఏ ఒక్కరికి కూడా ఇబ్బందులు కలగకుండా కేసీఆర్ ప్రభుత్వం అందరిని కన్నా బిడ్డల్లా చూసుకుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కాపు సోదరుల కొరకై హైదరాబాద్ మహానగరంలో ఐదు ఎకరాల భూమిని, కోటి రూపాయలను ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉండే ప్రతి పౌరుడు తెలంగాణ బిడ్డలేననీ ఎవరికి ఏ లోటు కలగకుండా కాపాడుకునే బాధ్యత సీఎం కేసీఆర్ తీసుకుంటారని బిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. గత ఎన్నికల్లో కూడా కాపు సంఘం వారందరూ టిఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలిపారని ఈ ఎన్నికల్లో కూడా కాపు సోదరులందరూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపుతారు అన్న నమ్మకం ఎమ్మెల్యే తనకుందని మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అన్ని ప్రాంతాల వారిని కాపాడుకునే బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని మాధవరం కృష్ణారావు కోరారు.

# రాబోయే రెండో పున్నమిన నేనేంటో తెలుస్తుంది

- బొల్లారంలో ఇంటి ఇలవేల్పుకు పూజలు,8లో ప్రచారం మొదలు
- తండ్రి సానుభూతి,ఆరు గ్యారెంటీ పథకాలు నా గెలుపుకు సోపానం
- తొమ్మిదన నామినేషన్ రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క రాక
- గద్దరన్న దారిలో వెన్నెల, పాటతో నాన్నా మాటతో నేను ఓటుతో మీరు రెడీగా ఉండండి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ మధ్ ఫోర్డ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సియన్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నెల పలు అంశాలపై మాట్లాడారు. ప్రతిపక్షాలను ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వీలు లేకుండా అధికార పార్టీ నేతలు అడ్డుకుంటున్నారని ? టికెట్ కన్ఫర్మ్ అయిన కూడా ప్రజల్లోకి అభ్యర్థులు ఎందుకు రావటం లేదు? పోలీసులు అనుమతులు ఇవ్వడంలేదా? కంటోన్మెంట్ నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది? అనుమతులు నిరాకరించి పరోక్షంగా ప్రతిపక్షాలను నివారణ చేసేందుకు కుట్రలు చేసినారా? దీని వెనుక ఎవరి హస్తముంది? ఎందుకు ఈ కుట్రలు చేయాల్సి వస్తోంది? కంటోన్మెంట్లో సానుభూతి పనిచేస్తుందా లేక పార్టీల ప్రభావం పనిచేయనుందా? ఒకవైపు తండ్రి గద్దర్ మరణంతో సానుభూతితో కాంగ్రెస్ నుంచి టికెట్ పొందిన వెన్నెల కంటోన్మెంటులో పున్నమి వెన్నెలగా ఎమ్మెల్యేగా వెలగనుందా.? కంటోన్మెంటులో ఎవరి ప్రాభల్యం ఎక్కువగా ఉంది.? కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 21 మందికి పైచిలుకు టికెట్ ఆశించిభంగపడ్డారు.రాజకీయాల్లో ఉద్దండలుగా పేరుందిన పేరొందిన వారందరూ కంటోన్మెంట్ నుండే ఉన్నారంటే టికెట్టు కోసం ఎంత తీవ్రంగా పోటీ ఉందో అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఒక పెద్ద సహసమే చేసింది అని చెప్పకతప్పదు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వెన్నెల కు టికెట్ ఇచ్చి భరిలోకి దించడం కత్తి మీద సాము వంటిదే అయినప్పటికీ అసంతృప్తులందరినీ కలుపుకొని పోవాలని అధిష్టానం సూచించింది. మరోవైపు వార్డు నేతలు, టికెట్ ఆశించిన వారందరినీ కలుపుకొని పోయేందుకు కసరత్తు చేపట్టారు. ఇప్పటికే కొందరిని కలిసి సంప్రదింపులు చేయడం,వారిని సంతృప్తి పరచడంచేశారు. అయినా అందరూ కలిసి వస్తారు అన్న నమ్మకం లేదు.?పార్టీ తీసుకున్న నిర్ణయాలు ప్రజల ఓటు బ్యాంకు తోనే గెలిచి తీరుతాని ధీమాను వ్యక్తం చేశారు వెన్నెల. స్థానిక వార్డు నేతలతో కలిసి ప్రచారం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు.ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి యంపీ,టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క రానున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓయూ విద్యార్థులు మద్దతు తెలిపారు. ఓయూ జేఏసీ నుండి 20 మంది యువత ప్రతిరోజు కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు.మరోవైపు అన్ని కుల సంఘాలు తమకు మద్దతు తెలిపాయని వెన్నెల స్పష్టం చేశారు. ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తెగా తనను ఆదరించాలని తమ ఇంటి బిడ్డగా చూడాలని దీవించాలని కోరారు.గత వారం రోజులుగా తనకు పోలీసుల నుండి అనుమతి రాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు దీని వెనకాల స్థానిక మంత్రి కుట్ర చేశారని ఆరోపించారు. ఓటమి భయంతోనే ఇటువంటి అవంతరాలు సృష్టించేందుకు బీఆర్ఎస్ కుట్రలు చేశారని ఓయూ విద్యార్థి జాక్ నేతకోమటి శ్రీను ఆరోపించారు. మరోవైపు ఆ మంత్రి ఉద్యమ ద్రోహి అంటూ ధ్వజమెత్తారు. కేసిఆర్ ప్రభుత్వానికి లిక్కర్ నోటిఫికేషన్ పై ఉన్న శ్రద్ధ ఉద్యోగాల నోటిఫికేషన్ పైన లేదని ఓయూ విద్యార్థులు విమర్శించారు. ఇసుక, మైనింగ్, భూ,విద్యా, మెడికల్ మాఫియా ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాలిస్తే బయటికి వస్తుందని చెప్పారు. ఇక రాష్ట్రంలో తాగునీరు పక్కన పెడితే లిక్కర్ అయితే ఏరులై పారుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు న్యాయం చేస్తామని గత రెండు పర్యాయాలు చెప్పిన ప్రభుత్వం ఈనాటికీ కూడా వారికి కనీస గౌరవం కల్పించలేదు తమ మానిఫెస్టోలో పొందుపరచకపోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.

ఈ కార్యక్రమంలో బొల్లి కిషన్, కోట శ్రీనివాస్,సురేష్,శ్రీనివాస్ సదానంద్, నరేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెల ప్రచారానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అడ్డుపడుతున్నారని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. పార్టీ కార్యాలయం ఏర్పాటు, ప్రచారానికి సంబంధించి పోలీసులు అనుమతి ఇవ్వడానికి ఆలస్యంకు కారనం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఒత్తిడి ఉందని ఆరోపించారు

# గొర్రె కాపరులకు రూ. 1 లక్ష చెక్కు ఇస్తాం

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఇంటింటా అమలు చేస్తాం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) రాయికల్ పట్టణంలో ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ సంఘం, మల్లన్న యాదవ సంఘం సభ్యులతో సమావేశమై మాట్లాడారు, తెలంగాణ వస్తే మంచి జరుగుతది అనుకుంటే ఉన్నయి మాయం చేసింద్రు. రేషన్ కార్డు దిక్కులేదు. ఒక్క ఇల్లు కట్టిచ్చిన పాపాన పోలేదు. 2014 తర్వాత పీఎఫ్ ఉన్న వారికి ఒక్కరికైనా పెన్షన్ ఇస్తున్నారా, పెన్షన్ కేసీఆర్ ఇంట్లకెళ్లి ఏమైనా ఇస్తుండా,పెన్షన్ పొందడం ప్రజల హక్కు.సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కాంగ్రెస్ పాలనలో పప్పు, ఉప్పులతో కలిపి తొమ్మిది రకాల వస్తువులు ఇచ్చినం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొమ్మిది రకాల వస్తువులు మళ్లీ ఇవ్వడంతోపాటు సన్నబియ్యం ఇస్తాం. రేషన్ కార్డు జారీ చేసేందుకు ఆన్లైన్ ఏడాదంతా తెరిచి ఉంచుతాం. ఆడబిడ్డ పెళ్లికి తల్లిదండ్రులకు రూ.1లక్ష సాయంతోపాటు పెళ్లి కూతురుకు తులం బంగారం కానుకగా ఇస్తాం. ఇల్లు లేని వారందరికి కుల, మతాలకు అతీతంగా కాంగ్రెస్ పాలనలో ఇళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. మళ్లీ ఇల్లు లేని వారందరికి రూ.5లక్షలతో ఇంటి నిర్మాణం కోసం మంజూరు చేస్తాం. కెసిఆర్ ఏది అడిగినా పెన్షన్ ఇస్తున్నమంటరు,మీ ఇంట్లకెళ్లి ఏమైనా ఇస్తున్నారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ రూ. 4000 ఇస్తుందని, బీడీ కార్మికులకు అందరికి ఎటువంటి ఆంక్షలు లేకుండ పెన్షన్ ఇస్తామని భరోసా ఇచ్చారు. వయసుతో నిమిత్తం లేకుండ వివాహమైన ప్రతి ఆడబిడ్డకు రూ.2,500 అందిస్తాం. గొల్ల కురుమలను బీసీ బంధులో చేర్చి, గొర్ల కొనుగోలుకు రూ.1లక్ష నగదు అందజేస్తాం,గొర్లు కొనుగోలు చేసుకునే అవకాశం గొర్లకాపరులకే ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చి, కాంగ్రెస్ విజయంలో భాగస్వాములు కావాలని జీవన్ రెడ్డి కోరగా, తమ ఓటు కాంగ్రెస్ కేనంటూ గొల్ల, కురుమలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయా పరిశీలకుని ఆకస్మిక తనిఖీ



జగిత్యాల(ప్రశ్న న్యూస్) ఎన్నికల టీంలా పనితీరుని ఎన్నికల వ్యయా పరిశీలకులు ఆశిష్ జిల్లాలో ఆకస్మికంగా పరిశీలించారు. ఆదివారం రోజున బుగ్గారం,ధర్మపురి, గొల్లపల్లి, జగిత్యాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి టీములను పరిశీలించారు. అలాగే పట్టణంలోని వివిధ పార్టీల ప్రచార వాహనాల అనుమతి పత్రాలను పరిశీలించారు.

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు



జగిత్యాల(ప్రశ్న న్యూస్) రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లాకు కేటాయించిన ఎన్నికల వ్యయా పరిశీలకులు అధికారి షీల్ ఆశిష్ జిల్లా కేంద్రానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్ బిఎస్ లతా, పరిశీలకులను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

# ఎలక్ట్రిషన్ సభ్యులకు అండగా మేముంటాం: రావుల శ్రీధర్ రెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్ )** ఉప్పల్ నియోజకవర్గం ప్రైవేటు ఎలక్ట్రిషన్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వరరావు, బాబు యాదవ్,సుధాకర్ రెడ్డి, మేకల శ్రీనివాస్,నరేందర్ రాజు, తదితరులు విచ్చేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం లో ఉన్న ఎలక్ట్రికల్ అసోసియేషన్ సభ్యుల సమస్యలను పరిష్కరించడంలో మేమందరం మీకు అండగా ఉంటామని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు సేవ చేయడంలో లక్ష్మారెడ్డి ఎప్పుడు ముందుంటాడని బి ఎల్ అర్ ట్రస్టు ద్వారా ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత లక్ష్మారెడ్డికి దక్కుతుందని ఉప్పల్ నియోజకవర్గంలోనే కాకుండా గ్రేటర్ హైదరాబాదులో ఎలక్ట్రిషన్ సభ్యులందరికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎన్నికల తర్వాత మీ సమస్యలను పరిష్కరించడంలో మేమందరం ముందుంటామని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా చూడాలని నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ ఎలక్ట్రిషన్ అధ్యక్షులు కొండ బాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా మేమందరం బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటామని మా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లామని మీ దృష్టికి కూడా తీసుకోవచ్చామని మా సమస్యలను పరిష్కరించాలని మా సభ్యులకు ప్రభుత్వపరంగా రావలసిన పథకాలు అందే విధంగా చూడాలని ఎలక్ట్రిషన్ సభ్యులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వ సహాయం అందించాలని ఈ సందర్భంగా బాల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ సభ్యులు మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, ఉదయ భాస్కర్, నర్సింగ్ రావు, నర్సింగ్, శ్రీకాంత్, సాయి, గిరి, లాలు బాబు,రామంతపూర్ అధ్యక్షులు గణేష్ గౌడ్, దేవేందర్ కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, భాష భాయ్ రవీందర్, శ్రీశైలం, సత్యం, యాదగిరి చారి, కోటేశ్వర రావు, రమేష్, రవి, కృష్ణ, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఎలక్ట్రిషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం గంగపుత్ర 'కారు'లో కోరుకంటి చందర్

### - కార్పోరేషన్ గంగపుత్రులంతా గులాబీ పార్టీకే జై
### - చందర్ కే తమ మద్దుతు ఇస్తున్నట్లు ప్రకటన - ఈసారి కూడా గెలిచేది బీఆర్ఎస్ పార్టేనని ధీమా





**రామగుండం (ప్రశ్న న్యూస్)** పెదపల్లి జిల్లాలోనే రామగుండం నియోజకవర్గం కీలకమైంది. అలాంటి స్థానంలో మరోసారి అసెంబ్లీ బరిలో నిలిచిన అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ ప్రెసిడెంట్ కోరుకంటి చందర్ కు గంగపుత్రులు అండగా నిలబడనున్నారు. ఈ మేరకు రామగుండం కార్పోరేషన్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో కోరుకంటి చందర్ 'కారు' గుర్తుకే మరోసారి ఓట్లు వేసి గెలిపించుకుంటామని సంఘం ప్రెసిడెంట్ రాసకట్ల సాంబమూర్తి వెల్లడించారు. గతంలోనూ తాము బీఆర్ఎస్ పక్షాన నిలబడ్డామని, ఆ మేరకు కోరుకంటి చందర్ ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ టిక్కెట్ పై అప్పటి సమీప ప్రత్యర్థి సోమారపు సత్యనారాయణపై 26 వేలపై చిలుకు ఓట్లతో భారీ విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. మరోసారి రామగుండం గంగపుత్రులంతా కోరుకంటి చందర్ కే ఓట్లేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో దాదాపు 25వేలపై చిలుకు గంగపుత్రులున్నారని తెలిపారు.సంఘం పెద్దలు బంగారి రాజయ్య బెస్త, జక్కనబోయిన కనకయ్య బెస్త, పాక దైవాధీనం బెస్త, యువ నేత బంగారి సుభాష్ బెస్త మార్గదర్శకంలో సంఘం ఎమ్మెల్యే చందర్ వైపే నిలవనున్నట్లు వెల్లడించారు.

**ఈసారి కూడా రామగుండం ఎమ్మెల్యేగా చందరన్నే : శ్యామల బెస్త**

ప్రస్తుతం ఎన్నికల్లో గంగపుత్రులంతా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష మేరకు బీఆర్ఎస్ కే ఓట్లేస్తామని మహిళా నాయకురాలు తాడబోయిన శ్యామల బెస్త తెలిపారు. రామగుండం గంగపుత్రుల అభివృద్ధి గులాబీ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈసారి కోరుకంటి చందర్ 50 వేల ఓట్ల మెజారిటీతో గెలవబోతున్నారని శ్యామల జోస్యం చెప్పారు. కార్యక్రమంలో ఏర్వ సునీత బెస్త, ఏర్వ ఉమ బెస్త, సుజాత బెస్త తదితర సంఘం మహిళలతో పాటు ఉపాధ్యక్షుడు జీదుల సురేష్ కుమార్ బెస్త, కార్యవర్గం నేతలు మాదరబోయిన కిరణ్ కుమార్ బెస్త, సీనియర్ నాయకుడు ఈశ్వర్ బెస్త తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ భారతావనికి దిక్సూచి బీఆర్ఎస్

### - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం మాత్రమే భవిష్యత్ భారతావనికి దిక్సూచి అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 500 మంది మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి ఎర్రబెల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో బీఆర్ఎస్ మాత్రమే కార్యకర్తల కోసం వారి సంక్షేమం కోసం పనిచేస్తున్నదని తెలిపారు. బీఆర్ఎస్‌లాంటి పార్టీ దేశంలోనే లేదన్నారు. కార్యకర్తల కోసం బీమా ప్రీమియం కట్టి.. ఏ కారణం చేత చనిపోయిన ఆ కార్యకర్తల కుటుంబానికి రూ. 2లక్షల బీమా అందజేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. దాదాపు కోటి మంది సభ్యులున్న పార్టీ మరొకటి లేదని చెప్పారు. అనుభవజ్ఞుడైన సీఎం కేసీఆర్ నేతృత్వం, సమర్థవంతమైన కేటీఆర్ యువ నాయకత్వం బీఆర్ఎస్ సొంతమన్నార. పార్టీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ రంగాల్లో అత్యంత ముందుందని ఆయన చెప్పారు. పార్టీలో చేరిన నేతలకు సముచిత గౌరవం, గుర్తింపు దక్కుతుందన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని.. పార్టీలో తన గెలుపునకు కృషి చేయాలని మంత్రి కోరారు.

## శ్రీశైల మల్లన్న సన్నిధిలో ప్రతి రోజు
# సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైలం (ప్రశ్న న్యూస్)దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా.శివశక్తి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, హైద్రాబాద్ వారిచే సంప్రదాయ నృత్య:కార్యక్రమము ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.
ఈ కార్యక్రమములో గణపతి నృత్యం, మూషికవాహన, శివతాండవం, దుర్గా శృతి, భో...శంభో, శివపంచాక్షరీస్తోత్రం, తదితర గీతాలకు జి.ఎస్. వాసు, జి. కాత్యాయణి, జి. శ్రీ వైష్ణవి, చంద్రిక, కమలాక్షి, సాయిప్రణవి, హర్షిత, అహరి శ్రీ, లహరిక, ప్రణవి, మోక్షిత, చైత్ర, వర్ణిక తదితరులు నృత్య ప్రదర్శనను చేయడం జరుగుతోంది.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలునిర్వహించబడుతున్నాయి.

## మేచరాజు పల్లి నుంచి కాంగ్రెస్ లో చేరికలు



**నెల్లికుదురు(ప్రశ్న న్యూస్ )**మండలంలోని మేచరాజుపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆపార్టీకి రాజీనామా చేసి,పార్టీ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి, బాలాజీ నాయక్ రంజిత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ మానుకోట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.చేరిన వారిలో మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గండు వీరన్న గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కోటగిరి గుంశావళి గౌడ్, దేశ గాని బలరాం గౌడ్ తోపాటు గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి ముఖ్య నాయకులు కోటగిరి యాదగిరి,రమేష్, సురేష్,ముంజంపల్లి చంద్రయ్య, గిరగత్తుల నందకిషోర్, రాములు, కూరపాటి వెంకటయ్య,నాగుల యుగేందర్, పల్లకొండ వెంకన్న తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెలిశాల లక్ష్మీ దేవేందర్రావు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కోయగిరి దేవేందర్ రెడ్డి, దేశగాని వెంకన్న, కోటగిరి రమేష్, ఢిల్లీ కళ్యాణ్, దేగల సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సనత్‌నగర్‌ను ఆదర్శ నియోజకవర్గం తీర్చిదిద్దుతాం

### - మంత్రి తలసాని

హైదరాబాద్ నగరంలోనే సనత్‌నగర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం తన లక్ష్యం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సనత్‌నగర్ డివిజన్‌లోని శివాజీనగర్, గాంధీ విగ్రహం, ఎస్ఆర్టీ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు పట్టి.. పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కారు గుర్తుకే ఓటు అంటూ ప్రకటించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే సనత్‌నగర్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపామని చెప్పారు. నగరంలోనే అత్యధికంగా సనత్‌నగర్‌లో పార్క్‌లున్నాయని, వాటిని అన్ని అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను సైతం ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. మంచినీటి రిజర్వాయర్‌ను నిర్మించి తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు వివరించారు. నియోజకవర్గంలో 50సంవత్సరాల్లో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసినట్లు వివరించారు. గతంలో ఇక్కడి నుంచి గెలిచి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి చేయలేని పనులను తాము చేశామని చెప్పారు. తాను నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నందున ప్రజల అవసరాలు, నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## అధికారంలోకి రాగానే
# ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం

### - మంత్రి నిరంజన్‌రెడ్డి



వనపర్తి, : ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హయాంలో కులవృత్తులకు ప్రోత్సాహం కల్పించాడని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం వడ్డెర, గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోను అమలు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి మహిళకు సౌభాగ్యలక్ష్మి కింద ప్రతినెలా రూ.3 వేలు భృతి చెల్లిస్తామని పేర్కొన్నారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన అభివృద్ధి మీ కండ్ల ఎదుట కనబడుతున్నదన్నారు. గీతా కార్మికులకు బీమా పథకాన్ని తీసుకొచ్చామన్నారు. జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ కార్యవర్గాన్ని ఒప్పించి పాలిటెక్నిక్ భవనం ఎదుట సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయించాని విషయాన్ని గుర్తు చేశారు. అలాగే ఎకరా స్థలాన్ని గౌడ భవనం కోసం కేటాయించామన్నారు. అనంతరం మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, ఇప్పుడు కొనసాగుతున్న సంక్షేమాలు కొనసాగాలంటే మీరందరూ ఒక్కతాటిపైకి వచ్చి మద్దతుగా నిలవా లన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన 200 మంది మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూర్ ప్రమోద్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## బజాజ్ ఫైనాన్స్ మినహా టాప్-10 సంస్థల ఎం-క్యాప్
## రూ.97,463 కోట్లు లబ్ధి.. రిలయన్స్‌కు భారీ లబ్ధి

దేశీయ స్టాక్ మార్కెట్లలో గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో తొమ్మిది సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 97,463.46 కోట్లు పెరిగింది. వాటిల్లో ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా లబ్ధి పొందింది. బజాజ్ ఫైనాన్స్ మాత్రమే రూ. 5,210.91 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ నష్టపోయింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ఇండెక్స్ సెన్సెక్స్ 580.98 (0.91శాతం) లాభంతో ముగిసింది.రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 36,399.36 కోట్లు పుంజుకుని రూ. 15,68,995.24 కోట్లకు పెరిగింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ. 15,305.71 కోట్ల లబ్ధితో రూ. 5,15,976.44 కోట్ల వద్ద ముగిసింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 14,749.52 కోట్లు పెరిగి రూ. 6,54,042.46 కోట్ల వద్ద స్థిర పడింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ. 11,657.11 కోట్ల లాభంతో రూ. 11,25,842.89 కోట్ల వద్ద నిలిచింది.భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 9,352.15 కోట్లు పెరిగి రూ. 5,23,087.22 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ. 6,320.4 కోట్లు పుంజుకుని రూ. 5,89,418.46 కోట్ల వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ. 3,507.08 కోట్లు పెరిగి రూ. 5,76,529.86 కోట్లకు చేరుకున్నది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ. 109.77 కోట్ల లాభంతో రూ. 12,26,093.23 కోట్ల వద్ద స్థిర పడింది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 62.36 కోట్లు పెరిగి రూ. 5,40,699.70 కోట్ల వద్ద స్థిర పడింది.బజాజ్ ఫైనాన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5,210.91 నష్టపోయి రూ. 4,49,604.04 కోట్లతో సరిపెట్టుకున్నది. గతవారం మార్కెట్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనసాగుతున్నది. తర్వాత స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఇన్ఫోసిస్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), బజాజ్ ఫైనాన్స్ నిలిచాయి.

## ఆకట్టుకున్న ఆటోల రేస్..



ముంబై: ఆటోల మధ్య రేస్ ఎంతో ఆకట్టుకున్నది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఫార్ములా 1 రేస్ కన్నా ఎంతో వినోదాత్మకంగా ఉందని నెటిజన్లు కొనియాడారు. ఒక గ్రౌండ్‌లోని రేస్ ట్రాక్‌లో మూడు ఆటోల మధ్య పోటీ జరిగింది. ఒక వ్యక్తి జెండా ఊపడంతో మూడు ఆటోలు పరుగులు తీశాయి. అయితే ఏ ఆటో గెలిచిందో అన్నది స్పష్టం కాలేదు. ఈ ఆటో రేస్ మహారాష్ట్రలో జరిగి ఉంటుందని భావిస్తున్నారు.కాగా, 'ఆటో జీపీ' శీర్షికతో తొలుత రెడ్డిట్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు చేశారు. ఫార్ములా 1 రేస్ కన్నా ఎంతో వినోదాత్మకంగా ఉందని కొందరు కొనియాడారు. అయితే ఆటో డ్రైవర్లు రోడ్డుపై చేసే విన్యాసాలు ఈ రేస్‌లో కూడా చేసి ఉంటే మరింత ఫన్‌గా ఉండేదని ఒకరు వ్యాఖ్యానించారు. మరోవైపు మంగళవారం మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాలో రివర్స్ ఆటో డ్రైవింగ్ పోటీలు నిర్వహించారు. సంగమేశ్వర యాత్ర సందర్భంగా హరిపూర్ గ్రామంలో జరిగిన ఈ పోటీలు ఎంతో ఆకట్టుకున్నాయి. రివర్స్ ఆటో రేస్ వీడియో క్లిప్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## బీఆర్ఎస్‌కు మద్దతుగా అమెరికాలో
## ఎన్నారైల టెస్లాలైట్ షో



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి.. ముఖ్యమంత్రిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేసేది కేసీఆరేనని ఎన్నారైలు స్పష్టం చేశారు. ఎన్నికల్లో పార్టీ గెలుపునకు మద్దతుగా యూఎస్ఏ విభాగం ఆధ్వర్యంలో అమెరికా డెలవేర్‌లో " నినాదంతో టెస్లాలైట్ షోనునిర్వహించారు. బీఆర్ఎస్ యూఎస్ఏ విభాగం కో ఆర్డినేటర్ తన్నీరు మహేశ్ ఆధ్వర్యంలో పిన్నా భాస్కర్ నేతృత్వంలో డెలవేర్‌లోని చార్లెస్ ఈ ప్రైమ్ మెమోరియల్ పార్క్‌లో 'గులాబీ జెండలే రామక్క' పాటతోకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నినాదంతో వినూత్నంగా టెస్లాటైట్‌షోను నిర్వహించినట్లు పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని కొనియాడారు. ఎన్నారైలంతా సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుకు మద్దతుగా నిలుస్తున్నారన్నారు.

## సీఎం కేసీఆర్ 'ప్రగతిపథం' వాహనాన్ని
## తనిఖీ చేసిన ఎన్నికల కమిషన్ అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ కాన్వాయ్‌ని పోలీసులు ఆదివారం తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం చేరుకున్న సీఎం కేసీఆర్ ప్రయాణించే ప్రగతిపథంవాహనాన్ని విధి నిర్వహణలో భాగంగాఎన్నికల కమిషన్ అధికారులు తనిఖీ చేసారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు సీఎం కేసీఆర్ పూర్తిగా సహకరించారు. తనిఖీకి సహకరించిన సీఎం కేసీఆర్‌కు పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



జనగామ : పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో పెద్ద ఎత్తున చేరుతున్నారు. తాజాగా పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లెపు యాదగిరి, దర్దేపల్లి గ్రామానికి చెందిన యాదవ యూత్ అధ్యక్షుడు జే.రమేష్ అధ్వర్యంలో 20 మంది, దేవరుప్పుల మండలం, చిన్నమడూరు గ్రామానికి చెందిన వేణుగోపాల స్వామి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మొలుగురి గణేష్ అధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు(%వీఱఅఱర్‌వతీ జుతీతీఖఎవశ్రీశ్రీఱ%) గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందన్నారు.

## గులాబీ గూటికి వలసల వెల్లువ..


### మంత్రి గంగుల సమక్షంలో భారీగా చేరికలు



కరీంనగర్ : ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో గులాబీ పార్టీలోకి పెద్ద ఎత్తున కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేరుతున్నారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం మంత్రి గంగుల నివాసంలో జిల్లాలోని బొమ్మకల్, మల్కాపూర్, మొగ్దుంపూర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రజలు, ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ కష్టాలు తప్పవన్నారు. బీఆర్ఎస్ పాలనే తెలంగాణ రక్షణల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్ గౌడ్, అంజిరెడ్డి గంగాధర లక్ష్మయ్య, గంగాధర చందు, ఒల్లాల మల్లేశం, తదితరులు ఉన్నారు.

## సూది మింగిన బాలుడు.. లంగ్‌లో చిక్కుకోగా

### అయస్కాంతం ద్వారా బయటకు తీసిన వైద్యులు



న్యూఢిల్లీ: ఒక బాలుడు ప్రమాదవశాత్తు సూదిని మింగాడు. ఆ సూది ఊపిరితిత్తుల్లోకి వెళ్లి చిక్కుకుంది. తీవ్ర దగ్గు, రక్తస్రావంతో అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకెళ్లిన ఆ బాలుడ్ని డాక్టర్లు కాపాడారు. లంగ్‌లోకి దిగిన నిడిల్‌ను అయస్కాంతం సహాయంతో బయటకు తీశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 1న ఏడేళ్ల బాలుడు పొరపాటున కట్టుమిషన్ సూదిని మింగాడు. పెద్దగా దగ్గడంతోపాటు నోటి నుంచి రక్తం కారుతున్న ఆ బాలుడ్ని అత్యవసరంగా ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించారు. కాగా, పరిశీలించిన డాక్టర్లు నాలుగు సెంటీమీటర్ల పొడవున్న నిడిల్ బాలుడి గొంతు నుంచి ఎడమ ఊపిరితిత్తులోకి వెళ్లినట్లు గుర్తించారు. లంగ్‌లోకి దిగిన ఆ సూది అక్కడ చిక్కుకున్నట్లు ఎక్స్‌రే ద్వారా తెలుసుకున్నారు. పీడియాట్రిక్ సర్జరీ విభాగానికి చెందిన డాక్టర్ విశేష్ జైన్, డాక్టర్ దేవేంద్ర కుమార్ కలిసి ఆ సూదిని ఎలా బయటకు తీయాలి అని దానిపై ఆలోచించారు. డాక్టర్ జైన్ వెంటనే చాందినీ చౌక్ మార్కెట్‌లోని ఒక వ్యక్తిని సంప్రదించారు. 4 మిల్లీమీటర్ల వెడల్పు, 1.5 మిల్లీమీటర్ల మందం ఉన్న అయస్కాంతాన్ని తెప్పించారు. క్లిష్టమైన ఎండోస్కోపిక్ ప్రక్రియ ద్వారా ఆ మ్యాగ్నెట్ సహాయంతో లంగ్‌లోకి దిగిన నిడిల్‌ను అతి సూనాయసంగా బయటకు తీశారు. వినూత్న పద్ధతిలో సర్జరీ నిర్వహించిన డాక్టర్లు ఆ బాలుడి ప్రాణాలు కాపాడారు. మరోవైపు బాలుడి ఊపిరితిత్తులోకి దిగిన సూదిని సాధారణ శస్త్రచికిత్స ద్వారా బయటకు తీయడం చాలా కష్టమని ఎయిమ్స్ డాక్టర్లు తెలిపారు. ఒకవేళ మ్యాగ్నెట్ ఫోర్స్‌కు ఆ నిడిల్ స్పందించి రాకపోతే తీవ్ర శ్రమతో కూడిన సంప్రదాయ శస్త్రచికిత్స చేయాల్సి ఉండేదని చెప్పారు. కడుపుతోపాటు, ఊపిరితిత్తిని ఓపెన్ చేయాల్సి ఉండేదని దీంతో ఆపరేషన్ ప్రక్రియ మరింత కష్టంగా మారేదని డాక్టర్ జైన్ వెల్లడించారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా లో విషాదం..

### చెరువులో పడి తల్లీకూతుళ్లు



నాగర్‌కర్నూల్ : జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. చెరువులో పడి తల్లీకూతుళు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. బట్టలు ఉతకడానికి చెరువుకు వెళ్లి తల్లి నారమ్మ(55), ఆమె కూతురు సైదమ్మ(37) మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనోలు గ్రామంలో చోటుచేసుకుంది. అదే గ్రామానికి చెందిన వీరిరువురు శనివారం బట్టలు ఉతకడానికి సమీపంలోని చెరువుకి వెళ్లగా ప్రమాదవశాత్తు చెరువులో పడ్డారు. గమనించిన స్థానికులు కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ఆదివారం వారి మృతదేహాలను వెలికి తీశారు. సైదమ్మ భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. తల్లీకూతుళ్ల మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## దేశ చరిత్రలో ఎక్కడ లేనివిధంగా దివ్యాంగులకు పింఛన్లు

### - మంత్రి గంగుల



కరీంనగర్ : పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్నఏకైక రాష్ట్రం తెలంగాణ అని బీసీ సంక్షేమ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం పద్మనాయక కల్యాణమండపంలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అన్ని అవయవాలు పనిచేసినా వక్రబుద్ధితో ఉన్నవారే అసలైన దివ్యాంగులని, ఎటువంటి కల్మషం లేకపోయినా విదివశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారు దైవసమానులన్నారు. వారు సమాజంలో చులకన భావానికి గురికాకుండా సగౌరవంతో బతకాలని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4016 పింఛన్ అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ.6016పింఛను అందజేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి.. కేసీఆర్ గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## కుల గణన, రుణ మాఫీ, గ్యాస్ సబ్సిడీ

### : చత్తీస్‌ఘడ్ మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ వరాల జల్లు



రాయ్‌పూర్ : అలవికాని హామీలతో మభ్యపెడుతూ ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలతో ఓటర్లను ఆశల పల్లకిలో ఊరేగిస్తోంది. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆపసోపాలు పడుతున్న కాంగ్రెస్ చత్తీస్‌ఘడ్‌లోనూ అమలుకు గ్యారంటీ లేని పథకాలను ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచింది. చత్తీస్‌ఘడ్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ ఆదివారం తన మ్యానిఫెస్టోను విడుదల చేసింది. కుల గణన, రుణ మాఫీ, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ వంటి పాత హామీలనే వల్లెవేసింది.రాజ్‌నంద్‌గావ్‌లో చత్తీస్‌ఘడ్ సీఎం భూపేష్ బఘేల్ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ క్యాటగిరీల కోసం కుల గణన చేపట్టనున్నామని సీఎం చెప్పారు. అణగారిన వర్గాల వారికి సామాజికార్థిక ప్రయోజనాలను అందించడంతో పాటు వారి కోసం ప్రత్యేక విధానాన్ని కూడా తమ ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. ధాన్యం క్వింటాల్‌కు రూ. 3200కు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. రూ. 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, రూ 10 లక్షల వరకూ ఆరోగ్య బీమా వర్తింపచేస్తామని అన్నారు. వ్యాపారాలకు 50 శాతం రుణ మాఫీని వర్తింపచేస్తామని వెల్లడించారు. ఇక నవంబర్ 7, 17 తేదీల్లో రెండు దశల్లో చత్తీస్‌ఘడ్‌లో పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## భార్యను చంపిన వ్యక్తి..

### బంధించేందుకు పిల్లలు యత్నించగా 3వ అంతస్తు నుంచి దూకాడు



లక్నో: ఇంట్లో గొడవ నేపథ్యంలో ఒక వ్యక్తి కత్తితో పొడిచి భార్యను చంపాడు. (%మీఖఅ ఝఎం ఎఱటవ్ శీ నమ్ఘ్ష్ట్ర%) ఇది చూసిన పిల్లలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అలాగే తల్లిని హత్య చేసిన తండ్రిని గదిలో బంధించేందుకు ప్రయత్నించారు. అయితే తప్పించుకునేందుకు అతడు అపార్ట్‌మెంట్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన ఆ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. ఆదిత్య కపూర్ ఓ బట్టల షాపులో పని చేస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి తర్వాత ఇంటికి వచ్చాడు. ఈ నేపథ్యంలో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన ఆదిత్య కత్తితో పొడిచి భార్యను చంపాడు. ఇది చూసిన పిల్లలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అలాగే తండ్రిని గదిలో బంధించేందుకు ప్రయత్నించాడు. అయితే ఆదిత్య తప్పించుకుని పారిపోయేందుకు ప్రయత్నించాడు.

ఈ క్రమంలో అపార్ట్‌మెంట్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. కాగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బిల్డింగ్ పైనుంచి దూకి గాయపడిన ఆదిత్యను అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

భార్యను హత్య చేయడంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ఆదిత్య తరచుగా భార్యతో గొడవ పడేవాడని, గతంలో పలుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించాడని పోలీసులు వెల్లడించారు.

## కుమ్రం భీం వర్ధంతి వేడుకల్లో విషాదం..

### విద్యుత్ షాక్‌తో ఇద్దరి మృతి



నిర్మల్ : జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కరెంట్ షాక్ తగిలి ఇద్దరు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన కడెం మండలంలోని చిన్న బెల్లాల్‌లో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..బెల్లాల్ గ్రామంలో కుమ్రం భీం వర్ధంతి వేడుకల సందర్భంగా జెండాను ఎగురవేస్తుండగా జెండా పైపు విద్యుత్ తీగలకు తగలడంతో గ్రామానికి చెందిన పెంద్రం మోహన్ (24), ఆత్రం భీంరావ్ (30) అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన వేడమ ఎంకును నిర్మల్ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రద్దు చేసుకున్న రైలు టికెట్‌పై

### 100 శాతం నగదు వాపస్ : పేటీఎం




న్యూఢిల్లీ: దీపావళి పండుగ సందర్భంగా రైలు, బస్సు టిక్కెట్ల కొనుగోలుపై పలు రాయితీలు అందిస్తున్నట్లు పేటీఎం తెలిపింది. పేటీఎమ్ ప్లాట్‌ఫాం ద్వారా బస్సు టిక్కెట్ల కొనుగోలుపై రూ.500 వరకు తగ్గింపును అందిస్తున్నట్లు వెల్లడించింది. పేటీఎం నుంచి రైలు టిక్కెట్టును కొనుగోలు చేసిన వాళ్లు తమ ప్రయాణ సమయానికి ఆరు గంటల ముందు టికెట్‌ను రద్దు చేసుకుంటే.. వారి ఖాతాలో టికెట్ కోసం చెల్లించిన నగదు పూర్తిగా జమ అవుతుందని తెలిపింది.
ఈ ఆఫర్ తత్కాల్ సహా అన్ని రకాల రైలు టిక్కెట్లకూ వర్తిస్తుందని పేటీఎం తెలిపింది. పేటీఎం ప్లాట్‌ఫామ్‌లో యూపీఐ ద్వారా రైలు టిక్కెట్ కోసం చెల్లింపులు జరిపినప్పుడు ఎలాంటి అదనపు రుసుములు ఉండవని పేటీఎం వెల్లడించింది.

## ఆసరా బంధువయ్యా..

## నీకు వేల వేల దండాలయ్యా




యాదాద్రి భువనగిరి : సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కండ్లలా భావించి మానవీయ పాలనను అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు ఇలా ఒకటేమిటి అనేక పథకాలు అమలు చేస్తూ తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపారు.అన్నింటిలో అత్యంత మానవీయ కోణంలో ఆలోచించి అమలు చేస్తున్న పథకం ఆసరా పింఛన్లు. వయసు మీదపడి..కన్నబిడ్డల ఆదరణకు నోచుకోక తిప్పలు పడుతున్న వృద్ధులకు గత ప్రభుత్వాలు రెండు వందలు ఇస్తే..దానిని రెండు వేలకు పెంచి వారికి పెద్ద కొడుకులా మారాడు. ఏ కష్టం వచ్చినా చూసుకునే ఆప్తబంధువయ్యాడు.అందుకే తిన్న రేవును, చేసిన సాయాన్ని మరువని పండుటాకులు 'ఆసరా బంధువయ్యా నీకు వేల వేల దండాలయ్యా.. నీవు సల్లంగా ఉండి మల్లా గెలవాలయ్యా' అంటూ చల్లని దీవెనలు అందిస్తున్నరు. అందుకు సజీవ సాక్ష్యమే ఈ చిత్రం. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ప్రచార రథంపై ఉన్న సీఎం కేసీఆర్ ఫొటోను ఎనిమిది పదులు దాటిన ఓ వృద్ధురాలు జిల్లాలోని రాజాపేటలో మొక్కుతూ సీఎం కేసీఆర్ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నది.

## పొరుగింటి మహిళపైకి పెంపుడు కుక్కను

### ఉసిగొల్పిన యువకుడు.. ఎందుకంటే..!



ఢిల్లీ: 'మీ కుక్క రోజూ మా ఇంటి ముందు మల విసర్జన చేస్తున్నది' అంటూ గొడవకు దిగిన పొరుగింటి మహిళపైకి ఓ యువకుడు తన పెంపుడు కుక్కను వదిలి దాడి చేయించాడు. అంతటితో ఆగక ఆ యువకుడు కూడా సదరు మహిళపై దాడి చేశాడు. ఒక వైపు కుక్క ఆ మహిళపై ఎగబడుతుండగానే ఆ యువకుడు కూడా ఆమెను నేలపై పడేలా బలంగా నెట్టేశాడు. ఢిల్లీలోని స్వరూప్ నగర్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. స్వరూప్ నగర్‌కు చెందిన రియా దేవి అనే మహిళ ఇంటి ముందు ఆమె పొరుగింటి వాళ్లు పెంచుకునే కుక్క రోజూ మల విసర్జన చేస్తున్నది. అలా జరగకుండా చూసుకోవాలని సదరు మహిళ ఎన్నిసార్లు చెప్పినా కుక్క యజమాని కుంటుంబం పట్టించుకోవడం లేదు. దాంతో శుక్రవారం ఆ మహిళకు కుక్క యజమాని ఇంటి ముందు గొడవకు దిగింది. ఆగ్రహించిన కుక్క ఓనర్ దాన్ని ఆమె పైకి ఉసిగొల్పాడు.ఒక వైపు పెంపుడు కుక్క ఆమెపై ఎగబడుతుండగానే ఆ కుక్క యజమాని కూడా ఆమెపై దాడికి పాల్పడ్డాడు. వచ్చీరావడంతోనే ఆమెను బలంగా నెట్టేయడంతో కింద పడిపోయింది. ఈ ఘటనలో మహిళకు ఒళ్లంతా గాయాలయ్యాయి. కాళ్లు, చేతులు, ముఖంపై కుక్క పంటి గాళ్లు పడ్డాయి. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేయగా బెయిల్‌పై బయటికి వచ్చాడు. బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నదని పోలీసుల తెలిపారు.

# కామారెడ్డిలో కాంగ్రెస్ బిగ్ స్కెచ్

కామారెడ్డి నుంచి గతంలో గెలిచిన షబ్బీర్ అలీ వంటి ప్రముఖ మైనార్టీ నేతను ఓడించేందుకు కేసీఆర్ ఇక్కడ పోటీ చేస్తున్నారని అక్కడ మైనార్టీ నేత ఓడిపోకుండా మరో నియోజకవర్గానికి మార్చి అక్కడ రేవంత్ పోటీకి దిగటం ద్వారా అక్కడి పరిస్థితులను సానుకూలంగా మలచుకోవాలనేది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది.

### పెరుగుతున్న ఉత్కంఠ

కామారెడ్డి నుంచి తొలుత బీజేపీ అభ్యర్థిగా ఎంపీ అర్వింద్ పేరు ప్రచారంలోకి వచ్చింది. ఆ తరువాత అభ్యర్థుల ప్రకటనలో మారింది.దీంతో, కాంగ్రెస్ వ్యూహం మార్చింది. బీసీ ఓట్ బ్యాంక్ పైన అక్కడ గురి పెట్టింది. గురి కుదిరితే పూర్తి అనుకూలంగా మారుతుందని లెక్కలు వేస్తోంది. ఇదే సమయంలో షబ్బీర్ అలీని నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీకి ఒప్పించింది. అక్కడ పెద్ద సంఖ్యలో మైనార్టీ ఓట్లు ఉన్నాయి. దీంతో, అక్కడ షబ్బీర్ అలీకి గెలుపు సునాయాసంగా భావిస్తున్నారు. ఇటు రేవంత్ కొడంగల్ తో పాటుగా కామారెడ్డిలో పోటీ చేయటం ద్వారా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికల్లో తానే నేరుగా కేసీఆర్ ను ఢీ కొడితే కేడర్ లో జోష్ పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో పాటుగా కేసీఆర్ కు గెలుపు కష్టతరం చేయాలనేది వ్యూహం. దీని ద్వారా మొత్తంగా ఆ ప్రాంతం పైన ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ సమీకరణాలతో కామారెడ్డిలో కేసీఆర్ వర్సస్ రేవంత్ పోటీ ఆసక్తి కరంగా మారుతోంది.

# కాలుష్యం ఎఫెక్ట్

దిగజారకుండా ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని నియంత్రించకుండా నాలుగో దశలో భాగంగా కఠిన ఆంక్షలను విధించింది. అత్యవసర సేవలు అందించే వాహనాలు మినహా కాలుష్యానికి కారణం అయ్యే మిగితా ట్రక్కులు ఏవీ రాకుండా నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఫోర్ వీల్ కమర్షియల్ వాహనాలు కూడా దేశ రాజధాని పరిధిలోకి అనుమతించమని స్పష్టం చేసింది. వీటితోపాటు ఇతర రాష్ట్రాల నుంచి ఢిల్లీకి వచ్చే సీఎన్జీ, ఎలక్ట్రిక్, బీఎస్ %ఎ×% వాహనాలను మాత్రమే ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలోకి అనుమతించాలని పేర్కొంది. వీటితోపాటు దేశ రాజధాని పరిధిలోని ప్రాంతాల్లో నిర్మాణాలు, కూల్చివేతలు పూర్తిగా ఆపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. హైవేలు, రోడ్లు, ఫ్లై ఓవర్లు, ఓవర్‌బ్రిడ్జ్‌లు, పవర్ ట్రాన్స్‌మిషన్, పైప్‌లైన్‌లు వంటి ప్రజా సంబంధ ప్రాజెక్ట్‌లతో పాటు అన్ని రకాల నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం విధించింది. వీటితోపాటు వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు తీసుకోవాల్సిన అన్ని అత్యవసర చర్యలు అమలు చేయాలని ఢిల్లీతోపాటు ఎన్‌సీఆర్ పరిధిలోని రాష్ట్రాలను కోరింది. ఇక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో మాత్రమే పనిచేయాలని నిబంధనలు పెట్టింది. మిగతా 50 శాతం మంది సిబ్బంది వర్క్ ఫ్రం హోమ్ చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా కంపెనీలకు సూచించింది. ఇక ఢిల్లీ పరిధిలోని ప్రైమరీ స్కూళ్లకు మరో ఐదు రోజుల పాటు సెలవులను పొడిగించింది. మొదట నవంబర్ 5 వ తేదీ వరకే సెలవులు ప్రకటించగా.. ఢిల్లీలో వాయు కాలుష్యం తగ్గకపోవడం కాకుండా పెరగడంతో సెలవులను పొడిగించినట్లు ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇక హైస్కూల్ పాఠశాలలు మూసివేయాల్సిన అవసరం లేదని ఒకవేళ అవసరమైతే ఆన్‌లైన్ తరగతులు నిర్వహించుకోవాలని సూచించింది. ఇక స్విట్జర్లాండ్‌కు చెందిన ఐక్యూఎయిర్ గ్రూపు నిర్వహించిన అధ్యయనం ప్రకారం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల జాబితాలో భారత్‌కు చెందిన 3 నగరాలు టాప్-10 లో ఉన్నాయి. ఇక మొదటి స్థానంలో ఢిల్లీ ఉండటం పరిస్థితిని తెలుపుతుంది. ఈ అత్యంత కాలుష్య నగరాల జాబితాలో మూడో స్థానంలో కోల్‌కతా, ఆరో స్థానంలో ముంబై ఉన్నాయి.ఈ జాబితా చూస్తే పరిస్థితి ఏ రకంగా ఉందో అర్థం అవుతోంది.

# కులగణనతో లాభాలేంటి.?

బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు.

### ఒకరిద్దరు చెప్తే సీఎం కాను

బీజేపీలో సీఎం అభ్యర్థిని ఎప్పుడూ ముందు ప్రకటించమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఎన్నికల తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు, అధిష్టానం కలిసి సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తారు. ఎవరో ఒకరిద్దరు చెప్తే సీఎం అయ్యే వ్యక్తి కానని, అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. పార్టీ సిద్ధాంతం కోసం పని చేసే చిత్తశుద్ధి గల కార్యకర్తనని అన్నారు. మేడిగడ్డ కుంగుబాటుపై స్పందించిన ఆయన, సీఎం కేసీఆర్ ఈ అంశంపై ఎందుకు ఇప్పటివరకూ స్పందించ లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ బ్యారేజీ పియర్ల కుంగుబాటుపై, జాతీయ డ్యాం సేఫ్టీ బృందం నివేదికను తప్పని ఎలా అంటారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ కుటుంబ ఆస్తులు స్వాధీనం చేసుకుంటామని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు.

### కేటీఆర్ కు సవాల్

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ కు బండి సంజయ్ సవాల్ విసిరారు. మేడిగడ్డ కుంగుబాటుపై వాస్తవ నివేదిక ఇచ్చిన కేంద్ర బృందంపై అవాకులు చవాకులు పేలుతున్న కేటీఆర్, తన తండ్రి కేసీఆర్ ను తీసుకొస్తే వాస్తవాలు నిరూపిస్తామని అన్నారు. 'డేట్, టైం ఫిక్స్ చెయ్. ఇరిగేషన్ నిపుణులతో కలిసి మేడిగడ్డకు వస్తా. మీ అయ్యను తీసుకురా. మేం వాస్తవాన్ని నిరూపిస్తాం. ప్రజలకు వాస్తవాలు బయటపెడదాం. మీ అయ్యను తీసుకొచ్చే దమ్ముందా.?' అంటూ సవాల్ విసిరారు. బీజేపీ అధికారంలోకి రాగానే కాళేశ్వరం కోసం పెట్టిన లక్షా 30 వేల కోట్లను కేసీఆర్ కుటుంబం నుంచి వసూలు చేస్తాం. కేసీఆర్ కుటుంబ ఆస్తులన్నీ జప్తు చేస్తాం. అని స్పష్టం చేశారు.

### రేవంత్ సీఎం కాలేరు

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని చూస్తే జాలేస్తోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డిని సీఎం కానీయొద్దని ముస్లిం పెద్దలంతా కలిసి రాహుల్ గాంధీని కలిశారని, అందుకు ఆయన సైతం అంగీకరించినట్లు తనకు సమాచారం ఉందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆ వెంటనే బీసీని సీఎంగా చేస్తామని జాతీయ నాయకత్వం ప్రకటించిందని, బీజేపీ ధైర్యానికి హ్యాట్సాఫ్ చెబుతూ ప్రజలు స్వాగతం పలుకుతున్నారన్నారు.

### ప్రధాని సభను విజయవంతం చేయాలి

ఈ నెల 7న జరిగే బీసీ ఆత్మగౌరవ సభకు ప్రధాని మోదీ హాజరవుతారని, అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.సోమవారంఉదయం11 గంటలకు కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు తెలిపిన ఆయన, తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

# మిమ్మల్ని మించిన తెలంగాణ ద్రోహులు ఉంటారా

నమ్మి రెండు దఫాలు అధికారమిస్తే రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్న వెన్నుపోటుదారులు మీరు అని విమర్శించారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి, కేవలం కుటుంబాన్ని అభివృద్ధి చేసుకున్న బందిపోట్లు అని కేసీఆర్, కేటీఆర్ పై నిప్పులు చెరిగారు. రాష్ట్రాన్ని 4 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టి దివాలా తీయించిన దొంగలు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### కాళేశ్వరంలో లక్ష కోట్ల దోపిడీ

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగడం, అన్నారంలోనూ డ్యామేజీ జరగడంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోటి ఎకరాల మాగానికి సాగునీరని పనికిరాని ప్రాజెక్ట్ కట్టి లక్ష కోట్లు కాజేశారని వైఎస్సార్ టీపీ చీఫ్ షర్మిల ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి 10 ఏళ్లలో లక్ష ఉద్యోగాలు ఇవ్వలేని మీరు నిరుద్యోగుల పాలిట వ్యతిరేక శక్తులన్నారు. 3 ఎకరాల భూమి,ఇంటికి 10 లక్షలు అని చెప్పి దళితులను దగా చేశారు. నిధులు, నీళ్లు, నియామకాల కోసం ప్రజలంతా ఏకమై సాగించిన ఉద్యమం సాక్షిగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది కానీ నిధులు మీ ఖజానాకు, నీళ్లు మీ ఫామ్ హౌజ్ కే చేరాయని.. నియామకాలు మీ ఇంట్లో వాళ్లకే అంటూ ఉద్యమ సిద్ధాంతంపై ప్రశ్నలు గుప్పించారు. రెండు పర్యాయాలు అధికారం ఇచ్చిన తరువాత సైతం సెంటిమెంట్ రాజకీయాలు చేసి గద్దెనెక్కాలనుకోవడం మీ అవివేకానికి, అత్యాశకు నిదర్శనం అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, నియంత పాలన చేస్తున్న తాలిబన్లను తరిమి కొట్టడానికి రాష్ట్ర ప్రజలు ఎన్నికలకు సిద్ధమయ్యారు అని షర్మిల పోస్ట్ చేశారు.

# బీజేపీతో జనసేన పొత్తు ఫైనల్

ఈ నెల 7న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ప్రధాని మోదీ బీసీ ఆత్మగౌరవ సభకు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి పవన్ కల్యాణ్ కూడా హాజరు కానున్నారు. ప్రధాని సభలో పాల్గొనాల్సిందిగా పవన్ కల్యాణ్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ లు కోరగా ఆయన అంగీకరించారు. ఎన్డీయే భాగస్వామిగా ఉన్న జనసేన, గతంలో జరిగిన అసెంబ్లీ, కార్పొరేషన్ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో సహకరించిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జనసేనతో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చిందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రానికి డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమని తెలిపారు.

### ఒప్పందానికి వచ్చాం

తెలంగాణలో ఒకటీ రెండు సీట్లు తప్ప మిగిలిన వాటిపై ఒప్పందానికి వచ్చామని జనసేనాని పవన్ కల్యాణ్ చెప్పారు. నరేంద్ర మోదీయే మళ్లీ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. ఇటీవల సమావేశంలోనూ ప్రధానిగా మోదీ ఉండాల్సిన ఆవశ్యకతను చర్చించామని, ఇందుకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

# కులగణనతో లాభాలేంటి.?

ఇచ్చారు.

### బిహార్‌లో కులగణన

ఇప్పటికే బిహార్ ప్రభుత్వం కులగణన చేపట్టగా.. తాము సైతం అందుకు సిద్ధంగా ఉన్నామని రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ ప్రకటించారు. ఒడిశా సర్కారు ఓబీసీ గణన చేపట్టింది. అక్టోబర్ 2న బిహార్ ప్రభుత్వం కులగణన వివరాలను వెల్లడించింది. కులగణన ప్రకారం బిహార్ జనాభా 13 కోట్ల 7 లక్షలకుపైగా ఉండగా.. ఆ రాష్ట్రంలో 63 శాతానికిపైగా ఓబీసీలు, ఈబీసీలే ఉన్నారు. అగ్రకులాలకు చెందిన వారు 15.5 శాతం ఉండగా.. 20 శాతం ఎస్సీలు, 1.6 శాతం ఎస్టీలు ఉన్నారు. బిహార్‌లో యాదవ సామాజికవర్గం జనాభా (14.26 శాతం) అత్యధికంగా ఉంది.

### నితీశ్ సర్కారు ఎలా చేసింది.?

కులగణన కోసం రూ.500 కోట్లు కేటాయించిన బిహార్ ప్రభుత్వం 2022 జూన్ 7న ఈ సర్వేను ప్రారంభించింది. ముందుగా రాష్ట్రంలో ఎన్ని కుటుంబాలు ఉంటున్నాయో జనవరి 7-21 తేదీల మధ్య ఓ సర్వే చేసి ఆ తర్వాత ఏప్రిల్ 15 నుంచి బిహార్లోని అన్ని కులాలు, మతాల వారీగా ప్రజల వివరాలు సేకరించింది. కానీ పట్నా హైకోర్టు స్టే విధించడంతో మే 15న ఈ సర్వే నిలిచిపోయింది. ఈ సర్వే చెల్లుతుందని 2022 ఆగస్టు 1న పట్నా హైకోర్టు తీర్పునిచ్చింది. దీంతో సర్వే మళ్లీ మొదలైంది. ఆగస్టు 25 నాటికి సర్వే ముగిసిందని బిహార్ ప్రభుత్వం ప్రకటించింది. సర్వే జరిగిన దాదాపు 10 నెలల తర్వాత ఆ వివరాలను ప్రజల ముందు ఉంచింది.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కులగణనకు వ్యతిరేకం. దీంతో ఈ అంశంతో బీజేపీని ఇరుకునపెట్టాలని భావిస్తోన్న కాంగ్రెస్ రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో మరోసారి అధికారంలోకి వస్తే కులగణన చేపడతామని హామీ ఇస్తోంది.

### కులగణన వల్ల ప్రయోజనం ఏంటి.?

కులగణన వల్ల రాష్ట్రంలో ఏ సామాజికవర్గానికి చెందిన ప్రజలు ఎంత మంది నివసిస్తున్నారు, వారి ఆర్థిక పరిస్థితి ఏంటనే విషయంలో ఓ క్లారిటీ వస్తుంది. వారి కోసం ఏయే పథకాలను అమలు చేయాలనే విషయంలోనూ ప్రభుత్వానికి స్పష్టత వస్తుంది. అంతేకాదు ఎన్నికల ప్రచారం సమయంలో ఆయా వర్గాలను ఆకట్టుకునేందుకు తగిన రీతిలో వ్యూహాలను రచించే అవకాశం పార్టీలకు ఉంటుంది.

### జగన్ సర్కారుకు కలిగే లబ్ధి ఏంటి.?

ఏపీలో కులగణన జరిగితే సామాజికవర్గాలు, మతాల వారీగా రాష్ట్రంలో ఎంత మంది నివసిస్తారనే విషయంలో ఓ క్లారిటీ వస్తుంది. బిహార్ ప్రభుత్వం కులగణనకు చాలా సమయం తీసుకోగా జగన్ సర్కారు మాత్రం రెండు నెలల్లోనే పూర్తి చేసి, ఫలితాలను ప్రకటించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నెల 21 నుంచి రాష్ట్రంలో కులగణన ప్రారంభం కానుంది. అసలే ఏపీలో కులాభిమానం, కులాల మధ్య ఆధిపత్య పోరు ఎక్కువ. మామూలుగానే ఏ నియోజకవర్గంలో ఏ కులం జనాభా ఎక్కువ, ఎవరికి టికెట్ ఇవ్వాలనే చర్చ జరుగుతుంటుంది. ఏపీలోనూ బీసీల జనాభానే ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే సంక్షేమ పథకాలతో ఆయా వర్గాలకు చేరువైన జగన్.. ఇప్పుడు తన ఓటు బ్యాంకును మరింత పదిలం చేసుకోవడానికే ఈ కులగణనకు మొగ్గు చూపుతున్నారనే భావన వ్యక్తం అవుతోంది.

# కాంగ్రెస్ వల్లే కేంద్రానికి సింగరేణి వాటా

పువ్వాడను ఇంకోసారి గెలిపిస్తే ఖమ్మం ప్రజలను పువ్వుల్లో పెట్టుకుని చూసుకుంటాడని స్పష్టం చేశారు. పువ్వాడ పువ్వులు కావాలా తుమ్మ ముండ్లు కావాలా అంటూ పరోక్షంగా తుమ్మల నాగేశ్వరరావుపై పంచులు పేల్చారు కేసీఆర్. ఖమ్మంకు పట్టిన దరిద్రం వదిలిందంటూ తమ్మలపై పరోక్షంగానే విమర్శలు చేశారు కేసీఆర్. ఓ గొప్ప మేధావి ఉన్నాడని ఆయన పువ్వాడ చేతిలో ఓడిపోతే పిలిచి మంత్రి పదవి ఇస్తే ఇప్పుడు పార్టీ మరి ఆయనే తనకు మంత్రి పదవి ఇచ్చాడని చెప్తున్నాడంటూ ఎద్దేవా చేశారు. మరో వ్యక్తి ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు కూడా తాకనీయనంటూ చెప్తున్నాడని పొంగులేటిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వ్యక్తి ఏమైనా ఖమ్మం ప్రజలను గుత్తకు పట్టుకున్నాడా అంటూ ప్రశ్నించారు. ఖమ్మం ప్రజలు ఎంతో తెలివైన వారని కమ్యూనిస్టులు ఎంతో చైతన్యాన్ని నింపారని విజ్ఞతతో ఆలోచించి పువ్వులు కావాలో ముండ్లు కావాలో ఆలోచించుకుని ఓటేయ్యాలంటూ ప్రజలకు కేసీఆర్ పిలుపిచ్చారు.అంతకు ముందు కొత్తగూడెం సభలో మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ దే అధికారమని సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ హయాంలో సింగరేణి టర్నోవర్ రూ.11 వేల కోట్లు మాత్రమే ఉండేది. సమైక్య రాష్ట్రం ఉంటే కొత్తగూడెం జిల్లా వచ్చేది కాదు. కొత్తగూడేనికి ప్రభుత్వ వైద్య కళాశాల వచ్చింది. ఈ నియోజకవర్గంలో 13,500 ఎకరాల పోడు భూమికి పట్టాలిచ్చాం. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కానిది బీఆర్ఎస్ హయాంలో చేసి చూపించాం. సీతారామ ప్రాజెక్టు 70 శాతం పూర్తైంది. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. నేనే వచ్చి సీతారామ ప్రాజెక్టు పూర్తి ప్రారంభిస్తా.' అని కేసీఆర్ తెలిపారు. ఎన్నికల సమయంలో కొన్ని పార్టీల నేతలు ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు బూతులు తిడుతూ, అబద్ధాలు చెబుతున్నారని కేసీఆర్ మండిపడ్డారు. ఎన్నికల్లో అభ్యర్థి గుణగణాలు చూసి ఓటెయ్యాలని, అభ్యర్థి వెనుక ఏ పార్టీ ఉంటుంది, ఆ పార్టీ వైఖరి, చరిత్ర చూసి వారిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కొంగు బంగారం మన సింగరేణి గనులు. 134 ఏళ్ల చరిత్ర గల సింగరేణి సంస్థ వందకు వంద శాతం మనకే ఉండేదని సీఎం కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలకు కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులు తెచ్చి, 30 - 40 ఏళ్లు అవి తిరిగి చెల్లించలేదని అన్నారు. అందుకే సమైక్య రాష్ట్రంలో కేంద్రానికి 49 శాతం వాటా వెళ్లిందని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చిన వెంటనే సింగరేణి రూపురేఖలే మార్చేశామని, సంస్థ టర్నోవర్ రూ.33 వేల కోట్లకు తీసుకుపోయామని వివరించారు. రూ.419 కోట్లుగా ఉన్న సింగరేణి లాభాలను రూ.2,184 కోట్లకు తీసుకుపోయామని చెప్పారు. దసరాకు రూ.700 కోట్ల లాభాలు కార్మికులకు పంచామని, నూతన నియామకాల వల్ల సింగరేణి యువ కార్మికులతో కళకళలాడుతోందన్నారు. తెలంగాణ రాక ముందు 6,400 ఉద్యోగాలు వస్తే, తెలంగాణ వచ్చిన తర్వాత తొమ్మిదన్నరేళ్లలో 19,463 ఉద్యోగాలిచ్చామని సీఎం కేసీఆర్ తెలిపారు. సింగరేణి అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరారు.

### ఎన్నడూ లేని దారుణాలు

సీఎం జగన్ బహిరంగ వేదికలపై ఎస్సీ, ఎస్టీ, బీసీలపై లేని ప్రేమలు ఒలకబోస్తున్నారని, కానీ ఆయా వర్గాలపై ఇది వరకూ ఎన్నడూ లేని విధంగా దారుణాలు కొనసాగుతున్నాయని లోకేశ్ ఆరోపించారు. టీడీపీ దళిత నేతను అక్రమంగా నిర్బంధించి దాడి చేసిన కల్లూరు సీఐపై డీజీపీ తక్షణమే విచారణ జరిపి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

### ఇదీ జరిగింది

టీడీపీ అధినేత చంద్రబాబు ఆగస్ట్ 4న పుంగనూరు, అంగళ్లులో పర్యటించిన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ క్రమంలో జరిగిన ఘటనల నేపథ్యంలో పులిచర్ల మండలం ముల్లంగివారిపల్లెకు చెందిన టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లంగి వెంకటరమణపై కేసు నమోదైంది. భీమగానిపల్లె కూడలి వద్ద జరిగిన అల్లర్ల కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ ఉన్నా, పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. అనంతరం పుంగనూరు కోర్టులో హాజరు పరచగా ముందస్తు బెయిల్ ఉండడంతో రిమాండును తిరస్కరించింది.

### చిత్రహింసలు పెట్టారు

అరెస్ట్ సందర్భంగా సీఐ శ్రీనివాసులు తనను చిత్ర హింసలకు గురి చేశారని బాధితుడు వెంకటరమణ ఆరోపించారు. 'పుంగనూరు మండలం భీమగానిపల్లె కూడలి వద్ద జరిగిన అల్లర్ల కేసుల్లోని నిందితుల జాబితాలో పోలీసులు నా పేరు చేర్చారు. కొన్ని కేసుల్లో హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది.

ఓ కేసులో నిందితుల జాబితాలో నా పేరు లేదని ప్రభుత్వ న్యాయవాదులే చెప్పారు. దీంతో ఈ కేసులో ముందస్తు బెయిల్ అక్కర్లేదని పిటిషన్ కొట్టేశారు. హైదరాబాద్ లో ఉన్న నన్ను కల్లూరు పోలీసులు ఇదే కేసులో గురువారం అరెస్ట్ చేశారు. సీఐ కత్తి శ్రీనివాసులు తీవ్ర పదజాలంతో దుర్భాషలాడారు. నోట్లో గుడ్డలు కుక్కి ఇష్టారీతిన బూటు కాళ్లతో తన్నారు. అరికాళ్లు, చేతులు తొక్కి పెట్టారు.' అని వాపోయారు. చిత్ర హింసల పర్వాన్ని వీడియో తీసి వైసీపీ నాయకులకు పంపారన్నారు. ఈ విషయాన్ని మేజిస్ట్రేట్ ముందు చెబితే రౌడీషీట్ తెరిచి బయటకు రాకుండా చూస్తామని బెదిరించినట్లు చెప్పారు. ప్రస్తుతం బాధితుడు తిరుపతి రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పుంగనూరు టీడీపీ ఇంఛార్జీ చల్లా రామచంద్రారెడ్డి శనివారం బాధితున్ని పరామర్శించారు. వెంకటరమణ తరచూ మంత్రి పెద్దిరెడ్డి వైఖరిని ఎండగడుతూ వీడియోలు పోస్ట్ చేస్తుంటారని టీడీపీ నాయకులు చెబుతున్నారు.

# బాక్స్ ఆఫ్ బోన్స్.. ఇప్పటికీ మిస్టరీగానే..!




అది 1992 మార్చి 30. అమెరికాలోని వ్యోమింగ్‌లోని థర్మోపోలిస్‌లో నివాసముంటున్న న్యూవెల్ సెషన్స్ ఇంట్లో ఉన్నట్టుండి గందరగోళం మొదలైంది. న్యూవెల్, అతడి స్నేహితులు కలసి.. ఓ పాత ట్రంకు పెట్టె తాళాన్ని పగలగొడుతున్నారు. గత ఆరేళ్లుగా అందులో ఏముందనే వారి కుతూహలం.. ఆ పనికి ఉసిగొల్పింది. తాళం ఊడింది. తలుపు తెరుచుకుంది. పాక్షికంగా కప్పిన ప్లాస్టిక్ కవర్‌ను తీసి చూస్తే.. అందులో ఒక బ్యాగ్.. ఆ బ్యాగ్‌లో ఓ మనిషి అస్థిపంజరం విడి భాగాలు ఉన్నాయి. అంతా షాక్. ఒక్కమాటలో చెప్పాలంటే గజగజా వణికిపోయారు. ఆ షాక్‌లోనే న్యూవెల్ భార్య డైసీ.. 'ఇప్పుడు ఏం చేద్దాం' అంది. 'గొయ్యి తవ్వి పూడ్చిపెట్టడం బెటర్' అన్నారంతా. అది మరింత నేరం కావచ్చని డైసీ హెచ్చరించింది. దాంతో న్యూవెల్.. ఆ ట్రంక్ పెట్టెను అక్కడ వదిలిపోయిన తన స్నేహితుడు గాబీ కోసం పరుగుతీశాడు.గాబీ ఎదురు పడగానే.. ట్రంక్ పెట్టె గురించి ఆరా తీసి.. అతడి హావభావాలను గమనించాలనుకున్నాడు. గాబీ 1986లో న్యూవెల్‌కి ఓ షెడ్‌ని అప్పగించాడు. వెళ్తూ వెళ్తూ కొన్ని వస్తువుల్ని అందులో వదిలేసి వెళ్లాడు. వాటిలో ట్రంకు పెట్టె ఒకటి. వదిలేసిన వస్తువుల్ని తీసుకెళ్లడానికి గాబీ చాలా సార్లు షెడ్‌కు వచ్చాడు కానీ..ఆ ట్రంక్ పెట్టెను తీసుకెళ్లే ప్రయత్నమైతే చెయ్యలేదు. 'ఎందుకు?' అని న్యూవెల్ అడగనూ లేదు. ఇప్పుడు గాబీని కలసిన న్యూవెల్.. 'షెడ్‌లో నువ్వు వదిలిపెట్టిన ట్రంక్ పెట్టె గుర్తుందా?' అని అడిగాడు. 'గుర్తుంది.. కానీ దాన్ని నేనెప్పుడూ తెరవలేదు. కొన్నప్పుడే దాని తాళంచెవి మిస్ అయ్యింది. డమ్మీ కీస్‌తో చాలా సార్లు ట్రై చేశా.. కానీ ఓపెన్ కాలేదు..' అంటూ ఎలాంటి తొణుకూ బెణుకూ లేకుండా సమాధానమిచ్చాడు గాబీ.అందులో మనిషి అస్థిపంజరం ఉందని న్యూవెల్ చెప్పగానే.. 'వేళాకోళాలు వద్దు బ్రదర్' అంటూ పెద్దగా నవ్వాడు గాబీ. తాను తమాషా చేయడం లేదని నమ్మించడానికి న్యూవెల్‌కి చాలా సమయమే పట్టింది. అయితే గాబీ సమాధానాల మీద న్యూవెల్‌కి నమ్మకం కుదరలేదు. వెంటనే న్యూవెల్.. జాన్ లమ్లీ అనే అధికారి సాయాన్ని కోరాడు. అతడి సమక్షంలోనే వివిధ పరీక్షల కోసం అస్థిపంజరం ల్యాబ్‌కి తరలింది. ఎడమ పుర్రెలో, ఎడమ భుజంలో బుల్లెట్స్ ఉన్నట్లు ఎక్స్‌రేలు తేల్చాయి. దాంతో పుర్రె ఆకారాన్ని బట్టి చనిపోయిన వ్యక్తి ఊహచిత్రాలను గీయించి .. విడుదల చేశారు పోలీసులు. దీనిపై పత్రికలు కూడా ప్రత్యేక శ్రద్ధచూపించాయి.లమ్లీ వెంటనే.. గాబీని కలసి, తన స్టైల్‌లో ప్రశ్నించాడు. అప్పుడు కూడా గాబీ తడబడలేదు. 'చాలా సార్లు పెట్టె ఓపెన్ చేయడానికి ప్రయత్నించాను. కానీ కుదర్లేదు. దాన్ని ఎక్కడ కొన్నానో గుర్తులేదు. కానీ.. అది 1973 నాటి పెట్టె' అని బదులిచ్చాడు. దాంతో వెంటనే లమ్లీ.. అస్థిపంజరాన్ని చెయెన్నేలోని వ్యోమింగ్ స్టేట్ క్రైమ్ ల్యాబ్‌కు అప్పగించాడు. అక్కడి ల్యాబ్ అధికారి శాండీ మేస్.. ఆ అస్థిపంజరం ఒక పురుషుడిదని, సుమారు 5.9 పొడవు ఉంటాడని తేల్చాడు. అప్పుడే దర్యాప్తు చేస్తున్న అధికారులకు.. గాబీ మిసిసిపీలో ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త అందింది. దాంతో ఈ హత్యకు గాబీకి కచ్చితంగా సంబంధం ఉందని తేలినా.. గాబీ లేకుండాపోవడంతో ట్రంక్ పెట్టె కేసుకు బ్రేక్ పడినట్టయింది.అప్పట్లో లయోవా వాసి షెల్లీ స్టాట్లర్(16), ఆమె తండ్రి ఈ కేసుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. 'బహుశా ఆ అస్థిపంజరం మీ తాత జోసెఫ్ ముల్వానీది కావచ్చ'ని స్టాట్లర్ తండ్రి పదేపదే అనుమానించాడు. అయితే అప్పట్లో స్టాట్లర్ పెద్దగా పట్టించుకోలేదు. ఏళ్లు గడిచేకొద్దీ.. స్టాట్లర్‌కు తన కుటుంబ చరిత్రపై ఆసక్తి పెరిగింది. ఒకసారి తన అమ్మమ్మ మేరీ అలైస్.. తన భర్త జోసెఫ్ ముల్వానీని తన కొడుకు జాన్ డేవిడ్ మోరిస్ చంపేసి ఉంటాడని బాధపడింది. తన తాత గురించి ఎన్నో ఎంక్వైరీలు చేసిన స్టాట్లర్‌కు 2017 వచ్చేసరికి.. ఆ అస్థిపంజరం తన తాత జోసెఫ్‌దేననే నమ్మకం బలపడింది. వెంటనే తన తల్లి కేథరిన్ డీఎన్‌ఏతో సరిచూడాలని అధికారులకు సిఫారసు చేసింది. అదే ఏడాది అక్టోబర్ 19న కేథరిన్ నుంచి డీఎన్‌ఏ నమూనా తీసుకున్నారు అధికారులు. అనుకున్నట్లే ఆ అస్థిపంజరం జోసెఫ్ ముల్వానీదే కావడంతో జాతీయస్థాయిలో ఈ కేసు మరోసారి వార్తలకు ఎక్కింది. జోసెఫ్ ముల్వానీ ఎవరో కాదు.1941 నాటి ఇల్లినాయిస్ నేషనల్ గార్డ్‌లోని 130వ పదాతిదళంలో సభ్యుడు. 2వ ప్రపంచ యుద్ధం సమయంలో పసిఫిక్ థియేటర్‌కి పోరాటయోధుడిగా వెళ్లాడు. తర్వాత కాలిఫోర్నియాలో రైల్‌రోడ్ వర్కర్ అయ్యాడు. మేరీ అలైస్‌ను వివాహం చేసుకున్నాడు. కేథరిన్, ఓఓ, పాట్రిక్ అనే ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. మరి మోరిస్ ఎవరు? మేరీ అలైస్ మొదటి భర్త కొడుకే జాన్ డేవిడ్ మోరిస్. 1963లో జోసెఫ్ లయోవాలో ఇల్లు కొని, అందులోకి కుటుంబంతో సహా మకాం మార్చాడు. ఉన్నట్టుండి జోసెఫ్ అదృశ్యమయ్యాడు. అప్పుడే 16 ఏళ్ల మోరిస్.. జోసెఫ్‌ను హత్య చేసి పాతిపెట్టి ఉంటాడని, ఆ తర్వాత తవ్వి శరీరభాగాలను పెట్టెలో పెట్టి.. థర్మోపోలిస్ తీసుకుని వెళ్లి ఉంటాడని స్టాట్లర్ కుటుంబం భావించింది.ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. మోరిస్, గాబీ ఒక్కరే కావడం. మోరిస్ ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో చలామణీ అయ్యాడని దర్యాప్తులో తేలింది. దాంతో గాబీ ఆత్మహత్య కూడా ఒక డ్రామా కావచ్చనే అనుమానాలు బలపడ్డాయి. అయితే నిజం బయటపడక మునుపే.. న్యూవెల్(ట్రంక్ పెట్టె ఓపెన్ చేసిన వ్యక్తి) 2003న, 2009లో మేరీ అలైస్(జోసెఫ్ భార్య) కన్నుమూశారు. 2019 మార్చి 29న వ్యోమింగ్‌లోని బల్లార్డ్ ఫ్యునరల్ హోమ్‌లో జోసెఫ్ కుటుంబ సమక్షంలో పూర్తి సైనిక స్మారక లాంఛనాలతో గౌరవప్రదంగా జోసెఫ్ అంత్యక్రియలు జరిగాయి. మొత్తానికీ ఈ కథలో గాబీ అలియాస్ మోరిస్ ఏమయ్యాడు? అసలు స్టెప్ ఫాదర్ అయిన జోసెఫ్‌ను ఎందుకు చంపాడు? అనేది మాత్రం మిస్టరీగానే మిగిలిపోయింది.

# ఇవన్నీ కలిపి బోన్‌లెస్ చికెన్ ముక్కల్ని బొగ్గు మీద కాల్చి తింటే!



చికెన్ కర్రీ, చికెన్ బిర్యానీ బోర్ కొట్టాయా? అయితే బోన్‌లెస్ చికెన్ ముక్కలతో ఇలా ఇండోనేషియన్ వంటకాన్ని ఇంట్లోనే తయారు చేసుకోండి!ఇండోనేషియన్ సటే

**తయారీకి కావలసిన పదార్థాలు:**బోన్‌లెస్ చికెన్ ముక్కలు కేజీ,కబాబ్ స్టిక్స్ ఆరు (చల్లటి నీటిలో రెండు గంటలపాటు నానబెట్టుకోవాలి,కీరా ఒకటి, ఉల్లిపాయ ఒకటి,ఆయిల్ వేయించడానికి సరిపడా.

**మ్యారినేషన్ కోసం:**నూనె మూడు టేబుల్ స్పూన్లు,నిమ్మగడ్డి రెండు రెమ్మలు,వెల్లుల్లి రెబ్బలు రెండు,పసుపు రెండు టీస్పూన్లు,ధనియాల పొడి టీస్పూను,కారం టీస్పూను,ఉప్పు రుచికి సరిపడాతేనె రెండు టేబుల్ స్పూన్లు,

**తయారీ...:**చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి.. మ్యారినేషన్ కోసం తీసుకున్న పదార్థాలన్నీ వేసి కలిపి ఆరుగంటలపాటు నానబెట్టుకోవాల.నానిన చికెన్ ముక్కలను కబాబ్ స్టిక్స్‌కు గుచ్చి బొగ్గు మీద కాల్చాలి.

రెండు పక్కల కాలిన తరువాత కొద్దిగా ఆయిల్ రాసి మరో ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి.కీరా, ఉల్లిపాయ ముక్కలు, ఏదైనా సాస్‌తో వేడివేడిగా సర్వ్ చేసుకోవాలి.



# అలాంటి వ్యక్తినే ప్రేమిస్తా.. పెండ్లాడతా..

## – ఫైనల్ డెసిషన్ చెప్పేసిన వేదిక

అమితాబ్ బచ్చన్, శ్రీదేవి నటన ఇష్టం. మణిరత్నం.. నా అభిమాన డైరెక్టర్! ఇండస్ట్రీలో ఒక్కొక్కరికీ ఒక్కో డ్రీమ్ ప్రాజెక్ట్ ఉంటుంది. నాకు మాత్రం.. నేను చేస్తున్న చిత్రాలన్నీ నా డ్రీమ్ ప్రాజెక్టులే! ప్రతి పాత్రలో వైవిధ్యం ఉంది.నటిగా ఎక్కువగా రోజులు కొనసాగాలంటే.. ఫిట్‌నెస్ కాపాడుకోవాల్సిందే! అందుకే రోజూ జిమ్ చేస్తా. యోగా కూడా మొదలుపెట్టాలని అనుకుంటున్నా.నాజూకుగా ఉండాలని నోరు కట్టేసుకునే రకం కాదు నేను. భారతీయ వంటకాలను ఇష్టంగా తింటాను. బయటి దేశాలకు వెళ్లినప్పుడు..స్థానిక రుచులనూ ఆస్వాదిస్తా. ఇంకో విషయం.. నేను పక్కా వీగన్‌ను. మాంసాహారం కాదు కదా.. పాలు, పాలతో చేసిన పదార్థాలను కూడా ముట్టను.నిజం చెప్పాలంటే.. నాకు చిన్నప్పటి నుంచే నటి కావాలని ఉండేది. పాఠశాల రోజుల్లో డ్యాన్స్ పోటీలు, నాటకాల్లో ఎక్కువగా పాల్గొనేదాన్ని. ప్రస్తుతం నా చేతిలో ఏడు ప్రాజెక్టులు ఉన్నాయి. ఇందులో తెలుగు వెబ్ సిరీస్ కూడా ఒకటి. అందులో టైటిల్ రోల్ నాదే! ఎంతో చాలెంజింగ్ పాత్ర అది. అందుకే, స్క్రిప్ట్ చూడగానే ఒప్పుకొన్నా.నేను డబ్బు కోసమే సినిమాలు చేయడం లేదు. కీర్తి ప్రతిష్ఠలే నాకు ముఖ్యం. ఎప్పటికీ నిలిచి ఉండేది పేరే. పరిశ్రమలో నాకంటూ ఓ స్థానం ఉండాలి, గుర్తింపు కావాలి.ఏ రంగంలో రాణించాలన్నా.. కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యం. ఎదుటివారితో ఎలా మాట్లాడుతున్నాం, ఎలా ఒప్పిస్తున్నాం, ఎలా మెప్పిస్తున్నాం.. అన్నదానిపైనే.. మన ఎదుగుదల ఆధారపడి ఉంటుంది. ఎవరిలో అయినా నేను చూసేది అదే!నా జీవిత భాగస్వామిలో నేను ప్రధానంగా కోరుకునేది.. ప్రశాంతతనే. ఎప్పుడూ శాంతంగా ఉంటూ, అందర్నీ అభిమానంగా చూసుకుంటే చాలు. అయితే, అతను ఇంటెలిజెంట్ అయి ఉండాలి. నాలా వీగన్ కూడా అయి ఉండాలి. అలాంటి వ్యక్తినే ప్రేమిస్తా, పెండ్లాడతా. ఇదే ఫైనల్.ప్రేమ అంటే ఏమిటో కచ్చితంగా నిర్వచించలేను. కానీ, ఈ సృష్టిలో అన్నిటికన్నా స్వచ్ఛమైంది మాత్రం.. అమ్మ ప్రేమే! ప్రతి ఒక్కరి జీవితంలో 'ప్రేమ–కుటుంబం' అనేవి అత్యంత ముఖ్యమైనవని నా భావన! అందుకే, ఫ్యామిలీతో గడిపేందుకే ఆసక్తి చూపుతాను. డ్యాన్స్, యాక్టింగ్ ఎక్కువగా ఇష్టపడతాను! చిన్నప్పుడు నన్ను నేను అద్దంలో చూసుకుంటూ.. మాధురీ దీక్షిత్, శ్రీదేవి పాటలకు డ్యాన్స్ చేసేదాన్ని. నా గుండెల్లో ఎప్పటికీ నిలిచి ఉండే మధుర జ్ఞాపకం అదే!

# అనన్య పాండేకు ఇష్టమైన డ్రింక్ ఇదే..!



ముంబై : ఉదయాన్నే కాఫీ తాగనిదే మనలో చాలా మందికి రోజు ప్రారంభం కాదు. కాఫీతో రోజును ప్రారంభిస్తే రోజంతా ఉత్సాహం, ఉత్తేజం వెన్నంటి ఉంటాయని కాఫీతో ఆ కిక్కే వేరని అంటుంటారు. కాపిచినో, ఎస్‌ప్రెస్సో, ఫ్లాట్ వైట్, కార్టడో వెరైటీ ఏదైనా కాఫీతో సేద తీరాల్సిందే అనే వారే అధికం.ఇక మనతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు కాఫీని ఆస్వాదించకుండా రోజు గడపలేం అంటున్నారు. ఇటీవల బాలీవుడ్ భామ అనన్య పాండే (%ూఅఖుఅఖు ్రఖుఅఖుఎ%) తన ఇన్‌స్టా గ్రాం స్టోరీస్‌లో ఆమె కాఫీ మగ్ ఫొటోను షేర్ చేశారు. తనను దీటుగా మలిచేవి అంటూ ఈ ఫొటోకు ఆమె క్యాప్షన్ ఇచ్చారు.


# తెలుగు సినిమాలో మొదటి నల్ల హీరో..

## 'జిగర్ తండ డబుల్ ఎక్స్' ట్రైలర్ రిలీజ్




కోలీవుడ్ స్టార్ హీరోలు రాఘవా లారెన్స్ ఎస్‌జే సూర్య లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం జిగర్ తండ డబుల్ ఎక్స్ 2014లో యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రిలీజై తమిళంలో సూపర్ హిట్‌గా నిలిచిన జిగర్‌తండ చిత్రానికి డబుల్ ఎక్స్ సీక్వెల్‌గా వస్తోంది. (ఇదే సినిమాను తెలుగులో మెగా హీరో వరుణ్ తేజ్ గద్దలకొండ గణేష అంటూ రీమేక్ చేసి హిట్ అందుకున్నాడు.) ఈ మూవీకి కోలీవుడ్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ లుక్‌తో పాటు జిగర్తాండ 2 టీజర్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉండగా.. మేకర్స్ ఈ సినిమా నుంచి ట్రైలర్ విడుదల చేశారు, "పాన్ ఇండియాలో ఇప్పుడు వచ్చే సినిమాల్లో.. అతనిలాంటి ఒక నల్లని హీరోను ఊహించుకుని చూడండి అంటూ ట్రైలర్ మొదలవుతుంది. నలుపు అంటే అంత చులకనా నీకు అనే బ్యాక్‌గ్రౌండ్ వాయిస్‌తో ట్రైలర్ నడుస్తుండగా.. సినిమాల్లో హీరో అంటే తెల్లగానే ఉండాలిగా మరి అనే చెప్పాగానే. తెలుగు సినిమాలో మొదటి నల్ల హీరో అంటూ.. గుర్రంపై వస్తున్న లారెన్స్‌ను ఎంట్రీ ఇస్తాడు.ఇక మొదటి పార్ట్ లాగానే జిగర్తాండ డబుల్ ఎక్స్ కూడా రౌడీకి, దర్శకుడికి మధ్య జరిగే సంఘర్షణ చుట్టూనే తిరుగుతుందని అర్థమవుతుంది. అలాగే ఈ సినిమా కథ 1975 నాటి రెట్రో స్టైల్‌లో సాగుతుందని ఈ ట్రైలర్ ద్వారా మేకర్స్ వెల్లడించారు. ఇక ఈ సినిమాలో గిరిజనులను కూడా చూపించడంతో కార్తీక్ సుబ్బరాజు ఏం ప్లాన్ చేసాడు అని ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా నవంబర్ 10న తమిళంతో పాటు తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.గీ

# డబుల్ ఇస్మార్ట్‌లో సంజయ్ దత్ రెమ్యునరేషన్ ఎంతో తెలుసా..?




టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం డబుల్ ఇస్మార్ట్ హై ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోంది. డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడని తెలిసిందే. ఈ పాత్ర కోసం మున్నాభాయ్ తీసుకుంటున్న రెమ్యునరేషన్ వార్త ఇప్పుడు ఇంట్రెస్టింగ్‌గా మారింది.తాజా టాక్ ప్రకారం ఈ కేజీఎఫ్ విలన్ ఏకంగా రూ.6 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడన్న వార్త ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. కేజీఎఫ్ చాప్టర్ 2 తర్వాత సంజయ్ దత్ మార్కెట్ పెరిగిందని తెలిసిందే. ఈ నేపథ్యంలో సంజయ్ దత్ డబుల్ ఇస్మార్ట్ రెమ్యునరేషన్ తీసుకుంటున్నాడంటూ తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. డబుల్ ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. అంటూ ఇటీవలే రామ్ సెట్స్‌లో సెల్ఫీ తీసుకుంటున్న స్టిల్‌ను షేర్ చేసింది పూరీ కనెక్ట్స్ బ్యానర్. ముంబైలో షూటింగ్ కొనసాగుతుంది. కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. 2024 మార్చి 8న సినిమా థియేటర్లలో సందడి చేయనుంది.. అంటూ ట్వీట్ చేసింది. రామ్ సిక్స్ ప్యాక్ బాడీలో కనిపిస్తున్న ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ శక్తిమంతమైన త్రిశూలం.. బ్యాక్ డ్రాప్‌లో మంటలు కనిపిస్తున్న లుక్‌తో.. సినిమాలో డబుల్ ఎంటర్‌టైన్ మెంట్ అందించబోతున్నట్టు చెప్పకనే చెబుతున్నాడు పూరీ. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నాడని తెలుస్తోండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# తన ఆరోగ్యానికి సంబంధించి కీలక అప్ డేట్ వెల్లడించిన సమంత



ప్రముఖ నటి సమంత గత కొంతకాలంగా మయోసైటిస్ సమస్యతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. మయోసైటిస్ కు అమెరికాలో కూడా చికిత్స చేయించుకున్నారు. తాజాగా తన ఆరోగ్యానికి సంబంధించి కీలక అప్ డేట్ ను సమంత వెల్లడించారు. ట్రీట్ మెంట్ కొనసాగుతోందని, ప్రస్తుతం క్రయోథెరపీ చికిత్స చేయించుకుంటున్నానని సమంత తెలిపారు. క్రయోథెరపీతో రక్తంలో తెల్ల రక్త కణాల సంఖ్య పెరుగుతుందని, రక్త ప్రసరణ సాఫీగా సాగుతుందని వివరించారు. మానసిక ఉల్లాసానికి ఈ క్రయోథెరపీ ఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. కాగా, ఈ చికిత్సలో భాగంగా సమంత మైనస్ 150 డిగ్రీల అతి శీతలమైన ఓ టబ్ లో కూర్చున్నారు. ఈ మేరకు ఇన్ స్టాగ్రామ్ లో స్టోరీ పోస్టు చేశారు.

# ఓటీటీలోకి వస్తున్న 'బాయ్స్




కన్నడలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే' తెలుగులో 'బాయ్స్ పేరుతో ఆగస్టు 26న విడుదలైన ఈ సినిమా మంచి విజయం సాధించడమే కాకుండా యువతను ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాకు నితిన్ కృష్ణమూర్తి దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కన్నడ వెర్షన్ ఇప్పటికే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా తెలుగు వెర్షన్ ఎప్పుడు వస్తుందా? ఎప్పుడు చూద్దామా? అని ఎదురుచూస్తుండగా.. మేకర్స్ ఒక సాలిడ్ న్యూస్ ఇచ్చారు. ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ వేదికగా నవంబరు 10వ నుంచి 'బాయ్స్ స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ చిత్రంలో ప్రజ్వల్, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స, తేజస్ జయన్న ప్రధాన పాత్రలు పోషించారు. రిషబ్ శెట్టి, రష్మీ గౌతమ్, తరుణ్‌భాస్కర్‌లు గెస్ట్ రోల్స్‌లో మెరిశారు. కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించిన ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి ఛాయ్ బిస్కెట్ వాళ్లు తెలుగులో విడుదల చేశారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. హాస్టల్ క్యాంపస్‌లో ఓ రాత్రి జరిగే కథ ఇది. అనుకోకుండా హాస్టల్‌లో ఉన్న వార్డన్ చనిపోవడం.. ఆ చావుకు కారణం హాస్టల్‌లో ఉండే ఓ గ్యాంగ్ అని చూపించడం.. దాంతో పానిక్ అయిన ఆ గ్యాంగ్ ఓ సీనియర్ హెల్ప్ తీసుకుని ఆ శవాన్ని యాక్సిడెంట్ అని క్రియేట్ చేయడం ఇలా క్రైమ్ చుట్టూ కథ తిరుగుతుంది. మాములుగా బాయ్స్ హాస్టల్ అంటే ఎలాంటి రచ్చ ఉంటుందో ఈ సినిమాలో కూడా అదే ఉంటుందని స్పష్టం అయింది. దానిని చాలా హ్యూమరస్ వేలో దర్శకుడు ఈ సినిమాను చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఓ వైపు శవంతో క్రైమ్‌ను మరోవైపు అదే శవం చుట్టూ కామెడీను భలేగా దర్శకుడు స్క్రీన్‌ప్లే రాసుకున్నాడు.

# రేవంత్ ఉచ్చులో కేసీఆర్

- కేసీఅర్ ఎత్తులకు రేవంత్ పై ఎత్తులు
- ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల్చే వ్యూహానికి రేవంత్ చెక్
- ప్రభుత్వ వ్యతిరేఖ ఓట్లను కాంగ్రెస్ వైపు తిప్పుకోవడంలో సఫలమైన రేవంత్
- కేసీఆర్ కు కొరకరాని కొయ్యగా మారిన రేవంత్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగడంతో ఎన్నికలకు సిద్ధంగా ఉన్న అన్ని పార్టీల నాయకులు నామినేషన్లు వేస్తున్నారు. ఇక పోలింగ్ కు మరికొన్ని రోజులే మిగిలి ఉండడంతో నాయకులంతా ప్రచారంలో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇదిలాఉండగా ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య గట్టి పోటీ నెలకొనగా బీజేపీ కాస్త వెనకబడిపోయింది అని చెప్పవచ్చు. ఇలాంటి తరుణంలో కేసీఆర్ ముందుగానే అన్ని సీట్లు ప్రకటించి అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసి ప్రచారంలో మునిగిపోవాలని సూచించగా ఇదే క్రమంలో కాంగ్రెస్ కూడా ఈసారి కేసీఆర్ ఎత్తులకు పైఎత్తులు వేసి ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. మరి సీఎం కేసీఆర్ ఈసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తుండగా దానికి వ్యతిరేకంగా టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరో వ్యూహన్ని గట్టిగా అమలు చేస్తున్నారు. ఆయితే బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలితే అది బీఆర్ఎస్ కే లాభం అని కేసీఆర్ ముందుగానే అంచనా వేసుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి దాన్ని ముందుగానే గ్రహించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు ఏమాత్రం కూడా చీలిపోకుండా తన వైపు తిప్పుకుంటున్నారు. ముఖ్యంగా టీడీపి, టీజేఎస్, సిపిఐ, వైయస్ఆర్టీపీ లాంటి పార్టీలను కూడా కలుపుకొని గ్రౌండ్ లెవెల్లో అన్ని విధాల కసరత్తులు చేస్తున్నారు. అంతే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి కమ్మ సామాజిక వర్గం ఓట్లు కూడా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేలా రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. అంతే కాకుండా చాలా నియోజకవర్గాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు అన్నింటిని ఏకం చేసి కాంగ్రెస్ వైపు మల్లేలా రేవంత్ రెడ్డి మంచి ప్లాన్ చేసి కేసీఆర్ కి కొరకరాని కొయ్యగా మారారు. అయితే కేసీఆర్ వేసినటు వంటి ముందస్తు ప్లాన్ కు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ఎత్తుకు పైత్తులు వేయడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నటువంటి పార్టీలన్నింటిని కాంగ్రెస్ పార్టీ ఓట్లుగా మలుచుకొని ఈసారి విజయం దిశగా దూసుకుపోతుందన రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## అసలు విషయం చెప్పిన కిషన్ రెడ్డి

- రాష్ట్ర అధ్యక్షునిగా బండిని తొలిగించిన దానిపై క్లారిటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీజేపీ కి ఇప్పుడున్న ఆదరణ వచ్చిందంటే దానికి కారణం బండి సంజయ్ కుమార్ అని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా తనదైన స్పీచులతో యువతను బీజేపీవైపు తిప్పుకోవటంతో పాటు కార్యకర్తల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపటంలో ప్రత్యేక పాత్ర పోషించారు. కేవలం కొన్ని స్థానాల్లో మాత్రమే ఆదరణ ఉన్న బీజేపీకి రాష్ట్రవ్యాప్తంగా ఓ జోష్ తిసుకొచ్చి రాష్ట్రంలో ప్రధాన పార్టీగా ఎదిగేలా చేసిన ఘటన బండి సంజయ్‌దే అని అందరూ ఒప్పుకునే విషయమే. అయితే పార్టీకి రాష్ట్రంలో ఇంత ఆదరణ తీసుకొచ్చిన బండి సంజయ్‌ను కరెక్టుగా ఎన్నికల సమయం సమీపిస్తున్నప్పుడే పదవి నుంచి తప్పించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించటం ఇప్పటికీ చర్చనీయాంశమే. అయితే దీని వెనుక ఏదో బూడూపుతానీ ఉందని ప్రత్యర్థులతో పాటు శ్రేణులు కూడా బహిరంగంగానే ఆరోపిస్తుంటాయి. బండి సంజయ్ అయితే కేసీఆర్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తారని కిషన్ రెడ్డి అయితే బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు ఫేవర్‌గా ఉంటారన్న కారణంతోనే ఆయన నుంచి బాధ్యతలు తప్పించి ఈయనకు ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఆరోపిస్తుంటారు. ఈ ఆరోపణలపై కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. పార్టీ అధ్యక్షుడిని మార్చడం అనేది పార్టీ అంతర్గత విషయమని చెప్పుకొచ్చారు. బీజేపీ అనే ఒక వ్యక్తి కోసం నడిచే పార్టీ కాదని స్పష్టం చేశారు. పార్టీలో ఒక మార్పు చేస్తున్నారంటే దానికి చాలా సమీకరణాలు ఉంటాయని వాటన్నింటినీ బయటికి చెప్పలేమని పేర్కొన్నారు కిషన్ రెడ్డి. ఇక తాను ఎవరికీ లొంగే వ్యక్తిని కాదని ఇంకెవ్వరికీ ఫేవర్‌గా ఉండబోనని స్పష్టత ఇచ్చారు కిషన్ రెడ్డి. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట కవితపై దర్యాప్తు ఇంకా నడుస్తోందన్న కిషన్ రెడ్డి అరెస్ట్ చేయకుంటే బీఆర్ఎస్‌తో కుమ్మక్కయినట్లు కాదని వివరించారు. నేషనల్ హెరాల్డ్ కేసులోనూ సోనియా గాంధీని, రాహుల్ గాంధీని కూడా విచారణ చేశారని వారిని కూడా అరెస్టు చేయలేదు అంటే కాంగ్రెస్‌తో కూడా బీజేపీ కుమ్మక్కయినట్టేనా అంటూ ప్రశ్నించారు కిషన్ రెడ్డి. అయితే బండి సంజయ్‌ను తప్పించేందుకు కారణం ఆయన చేసే వ్యాఖ్యలే అని స్పష్టంగా తెలుస్తోంది. లిక్కర్ స్కాం కేసులో కవితపై కాంట్రవర్సీ కామెంట్లు చేయటంతో మహిళా కమిషన్ కూడా ఆయనను మందలించింది. అలా కేసీఆర్ మీద ఆయన కుటుంబం మీద రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుండటంతో ఆ కామెంట్లే ఎన్నికల సమయంలో తమ పార్టీకి మరిన్ని తలనొప్పులు తెచ్చిపెడతాయని భావించిన అధిష్ఠానం.. మొట్టికాయలు వేయటంతో పాటు ఇంతకు ముందు అనుభవం ఉన్న కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించిందని అంతర్గత సమాచారం.

## ప్రచారంలో మల్లారెడ్డికి నిరసన సెగలు

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజల్లోకి వస్తున్న మంత్రి మల్లారెడ్డికి వరుసగా నిరసన సెగలు తగులుతున్నాయి. గ్రామాలలో తిష్ట వేసిన సమస్యలు, అసంపూర్తి పెండింగ్ పనులు కారణంగా ప్రచారంలో మంత్రి మల్లారెడ్డికి ప్రజల నుంచి నిరసన వ్యక్తం అవుతోంది. నిత్యం తన మాటలు, చేతలతో అందరి దృష్టినీ ఆకర్షించే మంత్రి మల్లారెడ్డికి తన నియోజక వర్గంలోనే నిరసనలు రావడంతో ఆయన కొంత అసహనానికి గురవుతున్నారు. తాజాగా ఆయనకు మేడ్చల్ నియోజకవర్గంలోని మేడిపల్లి మండలం అయోధ్య నగర్ కాలనీ వాసుల నుంచి నిరసన ఎదురయ్యింది. అయోధ్య నగర్ కాలనీ సమీపంలో ఉన్న డ్రైనేజీ నిర్మాణం జరగక పోవడం వల్ల ఆ మురుగునీరంతా చింతలకుంట చెరువులోకి వదులుతుండటంతో ఆనీరు తమ కాలనీ లోకి వచ్చి దుర్గంధం వ్యాపిస్తోందనీ ఆందోళన చేపట్టారు. మంత్రి మల్లారెడ్డి తన ప్రచారంలో భాగంగా మేడిపల్లి మండలం అయోధ్య నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా స్థానికులు ఆయనకు అడ్డు తగిలారు. స్థానిక చింతలకుంట చెరువులోకి వదిలిన డ్రైనేజీ నీరు, మురుగు నీటి వ్యర్థాలు అయోధ్య నగర్ కాలనీలోకి వస్తోందని స్థానికులు ఆయన్ను అడ్డుకున్నారు. డ్రైనేజీ నీరు తమ కాలనీలోకి రావడం వల్ల దోమలు, విష పురుగులు రావడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. గతంలో కూడా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరూ స్పందించక పోవడంతో మురుగు నీటి వ్యర్థాలు నడుమనే తాము గడుపుతున్నామని మంత్రి దృష్టికి తెచ్చారు. తమ సమస్య పరిష్కరించకుండా ఓటు వేసేది లేదనీ మంత్రికి అల్టిమేటం జారీ చేశారు. వెంటనే తమ సమస్యను పరిష్కరించాలని ఆందోళన నిర్వహించారు. అయితే ఈ విషయంలో మంత్రి మల్లారెడ్డి స్థానికులకు నచ్చ చెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ కాలనీ వాసులు వినకుండా మంత్రికి అడ్డుతగిలారు. దీంతో అక్కడ కొంతసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల కోడ్ రావడం వల్ల పనులు ఆగిపోయాయనీ, కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభించి త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన ఇచ్చిన హామీతో స్థానికులు సంతృప్తి చెందలేదు. మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, తమ సమస్య పరిష్కరించాలని అయోధ్య నగర్ కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రతిపక్షాలకు సారీ.. ఎందుకంటే గోపాలన్నే గెలవబోతుండు మళ్లోసారి

- అన్నివర్గాల మద్దతు కూడగడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్
- గులాబీమయమైన ముషీరాబాద్ నియోజకవర్గం
- సంక్షేమం, అభివృద్ధి జోడు ఎడ్లుగా పనిచేశారని ప్రజల కితాబు



**ముషీరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ సెంట్రల్ నగరంలోని అతీ కీలకమైన నియోజకవర్గంలో రెండోసారి ఎమ్మెల్యేగా ముఠా గోపాల్ గెలవబోతున్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా గులాబీమయం అవుతోందని నియోజకవర్గ ప్రజల్లో అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

### ఎవరినీ కదిలించినా కారుకే ఓటు

ప్రస్తుతం నియోజకవర్గంలో ముషీరాబాద్, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, అశోక్ నగర్, దోమల్ గూడ, రాంనగర్, కవాడిగూడ, అజామాబాద్, బొలక్ పూర్, పార్శిగుట్ట, అడిక్ మెట్, విద్యానగర్, నల్లకుంట, బాగ్ లింగంపల్లిలోని కొంత భాగం ఈ నియోజకవర్గం పరిధిలోనే ఉండగా, బస్తీ బస్తీల్లో బీఆర్ఎస్ జెండాకు బలం పెరుగుతోంది. ఈ మేరకు నియోజకవర్గంలోని ఏ



నలుగురు బస్తీ వాసులను కదిలించినా అందులో ముగ్గురు గులాబీ పార్టీకే తమ ఓటు అంటుండటం అధికార పార్టీ అభ్యర్థికి లాభం చేకూరనుంది. దీంతో కార్మిక క్షేత్రం ముషీరాబాద్ లో మరోసారి అసెంబ్లీ బరిలో నిలిచిన అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్, మిగతా పార్టీ అభ్యర్థుల కంటే ధీటుగా దూసుకెళ్తున్నారు టాక్.



### ఎన్నడూ లేనిది ఈ 5 ఏళ్లలోనే

గత 70 ఏళ్లలో ఎన్నడూ జరగని సంక్షేమం, అభివృద్ధి ఈ 5 ఏళ్లలో జరిగాయని స్థానికులు చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగానే మరోసారి బీఆర్ఎస్ పార్టీ గెలవాలని, తమ ఎమ్మెల్యేగా ముఠా గోపాల్ మళ్లీ గెలవాలని ఎక్కువమంది కోరుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే భారీగా 'కారు' గుర్తుకే ఓట్లు పడే అవకాశం ఉంది. దీంతో రెండోసారి ముషీరాబాద్ ఎమ్మెల్యేగా ముఠా గోపాల్ గెలవనున్నారని అప్పుడే నియోజకవర్గంలో జోరుగా ప్రచారం సాగుతుండటం గమనార్హం.

## బాన్సువాడ నియోజకవర్గంలో ఏనుగు రవీందర్ రెడ్డికి టికెట్ ఎలా ఇస్తారు

- ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 600 ఎకరాలు దళితుల భూములు కబ్జా చేసినందుకు ఇస్తారా.?
- టిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతిలో 35 వేల ఓట్లతో ఓడిన ఏనుగు రవీందర్ రెడ్డి కి టికెట్ ఇస్తారా.?
- టిఆర్ఎస్ పార్టీలో ఉంటూనే సొంత పార్టీ కార్యకర్తలపై గుండాయిజం చేసి కొట్టించి కేసులు పెట్టించిన ఘనుడైనందుకు టికెట్ ఇస్తారా.?
- బాన్సువాడ నియోజకవర్గం లో ఏనుగు రవీందర్ రెడ్డి ఏ విధంగా అర్హుడు అవుతాడు

**బాన్సువాడ (ప్రశ్న న్యూస్)** బాన్సువాడ నియోజకవర్గంలో ఏనుగు రవీందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నుంచి ఏ విధంగా టికెట్ ఇస్తారు అంటూ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా డెలిగేటు కొట్టం మనోహర్ ,హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎల్లారెడ్డి నియోజకవర్గం లో ప్రజల ఆధార అభిమానులను తగ్గించుకొని, సుమారు 600 ఎకరాల దళితుల భూములు కబ్జా చేసి అరాచకాలు సృష్టించిన ఏనుగు రవీందర్ రెడ్డికి బాన్సువాడ నియోజకవర్గం లో టికెట్ ఎలా ఇస్తారు అని వారు ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ సొంత పార్టీ కార్యకర్తలపై గుండాయిజం చేసి రౌడీయిజం చేసి కొట్టించి అక్రమ కేసులు పెట్టించిన ఘనుడైన ఏనుగు రవీందర్ ఇంటికి టికెట్ ఎలా ఇస్తారు అని వారు ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ హయాంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతిలో 35 వేల ఓట్లతో ఓడిపోయిన ఆయనకు టికెట్ ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. కొంతమంది ఇక్కడున్న వారు ఆయనకు బ్రోకరిజం చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. కష్టకాలంలో పాటిని ఆదుకొని పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, అధికార పార్టీకి ఎప్పటికప్పుడు ప్రశ్నల వర్షం కురిపించి ప్రజల పక్షాన నిలబడిన కాసుల బాలరాజు నిజమైన ఫైటర్ అని ఆయనకి ఎమ్మెల్యే టికెట్ వస్తుందని అన్నారు. ప్రతిసారి ఓడిపోయారు ఓడిపోయారు అంటున్నారు కానీ, మిగతా చోట్ల ఊడిపోలేదా అని ఆయన ప్రశ్నించారు. గడిచిన ఎన్నికల్లో టఫ్ ఇచ్చి చెమటలు పుట్టించిన కాసుల బాలరాజు ఈసారి టికెట్ కచ్చితంగా వస్తుందని ఈసారి కచ్చితంగా గెలిచి తీరుతారని అన్నారు. కాసుల బాలరాజ్ బీసీ కులస్తుడు కావడం వల్లనే ఆయనకు కొంతమంది ఒక వర్గంగా ఏర్పడి టికెట్ రాకుండా చేసి ఆయనపై పక్షపాత ధోరణి వహించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. బీసీ అభ్యర్థిగా కాసుల బాలరాజు కాంగ్రెస్ పార్టీ నుంచి నిజమైన ఫైటర్ అని వారు అన్నారు. అధిష్టానం ఆయన చేసిన సేవలు గుర్తించి ఆయనకే టికెట్ ఇస్తుందని అన్నారు. ఎల్ల రెడ్డి నియోజకవర్గం లో ప్రజలందరూ గెంటివేస్తే బాన్సువాడ నియోజకవర్గానికి వచ్చి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా అన్న ఏనుగు రవీందర్ రెడ్డి పగటి కలలు మానుకోవాలని బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు చాలా తెలివైన వారిని అన్నారు. గడిచిన ఎన్నికల్లో కాసుల బాలరాజు విన్నింగ్ అభ్యర్థిగా ఉండేవారని, కేవలం మాల్యాద్రి రెడ్డి కుటిల ప్రయత్నాలు, కక్ష సాధింపులు చేయటం వల్లే కాసుల బాలరాజు ఓటమిపాలయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని డ్యామేజ్ చేయటం కోసమే ఏనుగు రవీందర్ రెడ్డి, మాల్యాద్రి రెడ్డి కంకణం కట్టుకున్నారని విమర్శించారు. బీసీలకు అనగదొక్కడం కోసమే ప్రయత్నాలు చేస్తూ పక్షపాత ధోరణి బీసీలపై చూపడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిష్టానం కాసుల బాలరాజ్ కి టికెట్ ఇస్తుందని ఆయనే ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఈసారి బాన్సువాడ నియోజకవర్గం గడ్డపై ఎగురవేస్తారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588